www.prajadeevena.com


ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 11 | సంచిక : 364 | గురువారం | 5 నవంబర్ 2026 | పేజీలు : 04 వెల ₹ 5

మనం జనన మరణ చక్రం నుండి విముక్తి పొందాలనుకుం టున్నాం, ఎందుకంటే ఇది మరిం త దుఃఖానికి కారణమవుతోంది; మనం సుఖాల వెంట పరుగెడు తున్నాం కాబట్టి! "నాకు ఏమీ వ ద్దు, నేను ఇక్కడే, ఇప్పుడే సంతో షంగా ఉన్నాను" అని మనం ఏ రోజు అయితే అంటామో, అప్పు డే ఆ మార్పు జరిగిపోయినట్లు లెక్క. మీ విముక్తి, మీ స్వేచ్ఛ అ ప్పటికే మీకు లభించినట్లే. కోరికలే మన బంధనాలు, తృప్తే మన విముక్తి.

- గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ



అగ్రరాజ్యం అధినేతకు ఆశాభంగం

మధ్యంతర ఎన్నికల్లో డెమోక్రాట్ల ప్రభంజనం

ప్రతినిధుల సభ, సెనేట్ రెండింటిలోనూ పాగా

రిపబ్లికన్ల కంచుకోటలు బద్దలు.. చారిత్రక విజయం

వీటో అంటూ రెడ్ టోపీతో ట్రంప్ పోస్ట్

డెమొక్రాట్లతో కలిసి పనిచేస్తానని ప్రకటన

భారత సంతతి నేతలకు మిశ్రమ ఫలితాలు

సుహాస్, పియా దండియా, అరుణా మిల్లర్ గెలుపు

వివేక్ రామస్వామి, సరితా, మహేశ్ గనోర్కర్ ఓటమి

నా స్పేస్ లేజర్లు పనిచేయలేదనుకుంటా: ఎలాన్ మస్క్

ట్రంప్ నిర్ణయాలకు ఇక యూఎస్ కాంగ్రెస్‌లో అడ్డంకులు

వివరాలు 4 లో

అమెరికా మధ్యంతర ఎన్నికల్లో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రిపబ్లికన్ పార్టీ ఆధీనంలో ఉన్న కాంగ్రెస్పై డెమోక్రటిక్ పార్టీ పట్టుసాధించింది. ప్రతి నిధుల సభతోపాటు సెనేట్లో నూ మెజారిటీ దిశగా స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ట్రంప్ రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత జరిగిన ఈ ఎన్నికలు ఆయన పాలనపై ప్రజాభిప్రాయానికి ప్రతిబింబంగా నిలిచాయి.





ముంచెత్తిన 'మురసు'

ఉమ్మడి ఖమ్మం జిల్లాపై తీవ్ర ప్రభావం..

రాష్ట్రంలోనే అత్యధికంగా అశ్వారావుపేటలో 27.8 సెం.మీ వర్షపాతం

గ్రామాల మధ్య నిలిచిన రాకపోకలు

వరి, పత్తి పంటలకు తీవ్రనష్టం

ప్రజా దీవెన, హైదరాబాద్ : మురసు తుపాను ఉమ్మడి ఖమ్మం జిల్లాపై తీవ్ర ప్రభావం చూపింది. బుధవారం ఉదయం నుంచి భద్రాద్రి జిల్లాలో సగటున 3.4 సెం.మీ. వర్షపాతం నమోదు కాగా.. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా అశ్వారావుపేట మండలంలో 27.85 సెంమీ వర్షపాతం నమోదైంది. మంగళవారం ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు ములకలపల్లిలో 19.7 సెంమీ, దమ్మపేటలో 19.1, పాల్వంచలో 12 సెంమీ, కొత్తగూడెంలో 11.8 సెంమీ, చుంచుపల్లిలో 11.6, లక్ష్మీదేవిపల్లిలో 10.7, భద్రాచలంలో 10.4 సెంమీ వర్షపాతం నమోదైంది. ఖమ్మం జిల్లాలో 9.2 సెం.మీ. వర్షపాతం నమోదు కాగా

మిగతా 2 లో

సదర్ సమ్మేళనం సంస్కృతి సంప్రదాయం

రాష్ట్ర పండుగగా గుర్తించి 5 కోట్లు కేటాయించాం..

యాదవులకు సముచిత స్థానం కల్పిస్తాం

హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు యాదవుల సహకారం ఉండాలి

సదర్ సమ్మేళనంలో సీఎం రేవంత్‌రెడ్డి




ప్రజా దీవెన, హైదరాబాద్ : సదర్ వేడుకలు తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ఉత్సవాలను తమ ప్రభుత్వం రాష్ట్ర పండగగా గుర్తించడంతో పాటు రూ.5 కోట్లు కేటాయించిందని తెలిపారు. రాబోయే రోజుల్లో యాదవులకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇందిరాపార్కు వద్ద నిర్వహించిన శ్రీకృష్ణ సదర్ సమ్మేళనానికి సీఎం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడికి, పలు ప్రాంతాల నుంచి తీసుకొచ్చిన దున్నపోతులకు పూజలు చేశారు. అనంతరం సభలో మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరాభివృద్ధిలో యాదవుల పాత్ర ఎంతో

మిగతా 2 లో

నేడు తెలంగాణ క్యాబినెట్

గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ.. ఏర్పాట్లతో పాటు ఎల్‌నినో ప్రభావం, కరువు మండలాలపై చర్చ

భరోసా పేరిట ఫేక్ మెసేజ్‌లు



సీఎం పేరుతో 2.73 లక్షల మంది రైతులకు మెసేజ్‌లు

బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్లు సందేశాలు

తమకు సంబంధం లేదని వ్యవసాయ శాఖ ప్రకటన

03



ఒకరు సంచులు మోస్తరు మరొకరు చెప్పులు మోస్తరు

తెలంగాణ ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెడుతున్నారు

ముఖ్యమంత్రి రేవంత్‌ను ప్రియాంక బౌన్సర్లు నెట్టివేస్తున్నరు!

అమిత్‌షా ముందు బౌన్సర్‌లా కేంద్రమంత్రి బండి పరుగులా?

తనకన్నా చిన్నోడైన అమిత్‌షా కాళ్లకు రాంచందర్‌రావు దండాలా?

ఆ పార్టీలను నమ్మితే ఢిల్లీ, గుజరాత్‌లకు తెలంగాణను అమ్మేస్తరు

తెలంగాణభవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక

వివరాలు 3 లో

తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఢిల్లీ పెద్దల ముందు తలవంచుతున్నారని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేతారక రామారావు తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్ర హకుల కంటే తమ రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తూ తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీ నాయకత్వల ముందు తాకట్టు పెడుతున్నారని మండిపడ్డారు.



కండక్టర్ ప్రవళికకు కన్నీటి వీడ్కోలు

మణుగూరులో అంతిమ సంస్కారాలు..

నివాళులర్పించిన కార్మికులు, ఉద్యోగులు

ఖమ్మం రీజియన్‌లో బస్సుల బంద్

విధులు బహిష్కరించిన ఉద్యోగులు

రాష్ట్రవ్యాప్తంగా నల్లబ్యాడ్జీలతో నిరసన

కండక్టర్ మృతిపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి

2

ముంచెత్తిన 'మురసు'

మొదటి పేజీ తరువాయి

అత్యధికంగా పెనుబల్లిలో 22.5 సెం.మీ నమోదైంది. అశ్వారావుపేటలోని కాలనీలన్నీ జలమయమయ్యాయి. గుర్రాలచెరువు రోడ్, భద్రాచలం రోడ్, సత్తుపల్లి, రాజమండ్రి వెళ్లే జాతీయ రహదారులపై నాలుగు అడుగుల మేర వరదనీరు ప్రవహించింది. దీంతో రాజమండ్రి రహదారిపై రెండు గంటల పాటు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దొంతికుంట చెరువుకు వరదనీరు అధికంగా రావటంతో పరిస్థితి తీవ్రతను గుర్తించిన అధికారులు చెరువుకు గండి పెట్టి నీటిని వదిలారు. అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి మండలాల్లో 1,500 ఎకరాల్లో వరి, 1,600 ఎకరాల్లో మినుము పంట దెబ్బతిన్నట్టు వ్యవసాయశాఖ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. ఖమ్మం జిల్లాలో సుమారు 25 వేల ఎకరాల్లో వరి, 50 వేల ఎకరాల్లో పత్తి, మరో 5 వేల ఎకరాల్లో ఇతర పంటలు మొత్తం 80 వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్టు ప్రాథమిక అంచనా. ములకలపల్లి మండలం మూకమామిడి ప్రాజెక్టు వాగులో మిరయాల మధు అనే రైతు చిక్కుకుపోయి చెట్టుపైకి ఎక్కాడు. అధికారులు ఎన్డీఆర్ఎఫ్ బృందం సహాయంతో ఒడ్డుకు చేర్చారు. దమ్మపేట మండలం మల్లెపూల వాగులో నాగమణి అనే మహిళ చిక్కుకుపోవడంతో మంత్రి తుమ్మల కలెక్టర్‌తో మాట్లాడి రెస్క్యూ టీం ద్వారా రక్షించారు.



పెదవాగు ప్రాజెక్టు రింగ్‌బండ్‌కు గండి...

అశ్వారావుపేట మండలం గుమ్మడివల్లి గ్రామ సమీపంలోని పెదవాగు ప్రాజెక్టుకు మరోసారి గండి పడింది. ప్రాజెక్టు వద్ద తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రింగ్‌బండ్ కొట్టుకుపోయింది. దీంతో రూ. కోట్ల నిధుల నీటిపాలవగా అన్నదాతలకు సాగునీటికి కష్టాలు ఎదురయ్యే పరిస్థితి ఏర్పడింది. వెరసీ రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 165 మండలాల్లో వర్షపాతం నమోదైనట్లు వాతావరణ కేంద్రం తెలిపింది. గురువారం రాష్ట్రంలోని పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, రంగారెడ్డి జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ జిల్లాలకు యెల్లో అలెర్ట్ జారీ చేసింది.

వరదల్లో సహాయక సిబ్బంది గల్లంతు

బోట్లు తిరగబడటంతో కొట్టుకుపోయిన..
10 మంది ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, ఓ స్థానికుడు
అధికార వర్గాల్లో తీవ్ర ఆందోళన.. గాలింపు
క్షేమంగా ఉన్నామంటూ అర్ధరాత్రి సమాచారం

ప్రజా దీవెన, ఖమ్మం : చెరువు అలుగు పోస్తుందని.. చేపలు బయటకు వెళ్లిపోతాయని వలలు కట్టేందుకు వెళ్లి.. మత్స్యకారులు వరదలో చిక్కుకోగా.. వారిని కాపాడేందుకు 10 మంది ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, మరో స్థానికుడు వెళ్లి.. బోట్లు తిరగబడడంతో వరదలో కొట్టుకుపోయారు. అర్ధరాత్రి వరకు గాలింపు చేపట్టి నలుగురు సిబ్బందిని రక్షించారు. మిగిలిన వారికోసం గాలింపు కొనసాగుతోంది. ఈ ఘటన బుధవారం ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బేతుపల్లిలో చోటుచేసుకుంది. మురసు తుఫాన్ కారణంగా రెండురోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎగువ నుంచి వచ్చిన వరదతో బేతుపల్లి పెద్ద చెరువు అలుగు పోస్తోంది. దీంతో చెరువులోని చేపలు బయటకు వెళ్లకుండా వలలు ఏర్పాటు చేసేందుకు మధ్యాహ్నం 2గంటల ప్రాంతంలో 8 మంది జాలర్లు అలుగు వద్దకు చేరుకున్నారు.

ఒక్కసారిగా వరద ఉధృతి పెరగడంతో వారంతా అక్కడే చిక్కుకుపోయారు. స్థానికుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్, రెస్క్యూ బృందాన్ని రప్పించారు. తొలుత ఒక బోటులో వెళ్లిన సిబ్బంది ముగ్గురు మత్స్యకారులను సురక్షితంగా చెరువు కట్టమీదకు తీసుకువచ్చారు. ఆ తర్వాత రెండు బోట్లలో 10 మంది ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, వారికి సాయంగా స్థానికుడైన బి.రాజు బయలుదేరారు. అయితే వరద ఉధృతికి రెండు బోట్లు తిరగబడి మొత్తం 11 మంది కొట్టుకుపోయారు. వరద ఉధృతికి కొట్టుకుపోయిన వారు ఏమయ్యారో తెలియకపోవడంతో తీవ్ర ఆందోళన నెలకొంది. దీనిపై కలెక్టర్ దివాకరకు సమాచారం అందించడంతో హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్, కొత్తగూడెం ఎస్పీ రోహిత్‌రాజు కూడా చెరువు వద్దకు చేరుకుని గాలింపు చర్యలను పర్యవేక్షించారు. ఓవైపు కొట్టుకుపోయిన వారి కోసం గాలింపు కొనసాగిస్తూనే అలుగు వద్ద చిక్కుకున్న మిగిలిన ఐదుగురు మత్స్యకారులను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. ఈ క్రమంలో రాత్రి 11.30 గంటల సమయంలో తాము వరదలో మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్నామంటూ కొట్టుకుపోయినవారు సెల్‌ఫోన్ ద్వారా లొకేషన్ పంపించారు. దీంతో ఎన్డీఆర్ఎఫ్ బృందం బోటులో బయలుదేరి.. వారు పంపిన లొకేషన్‌లో నలుగురిని గుర్తించి కాపాడింది. మిగిలిన వారు ఎంతదూరంలో ఉన్నారు, ఏమయ్యారన్నది ఇంకా తెలియలేదు. అర్ధరాత్రి 12 గంటల తరువాత కూడా గాలింపు కొనసాగుతోంది. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి చెరువు వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరా తీశారు. బాధితులందరినీ సురక్షితంగా ఒడ్డుకు చేర్చాలని ఆదేశించారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఎప్పటికప్పుడు అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతూ అప్రమత్తం చేశారు.

కండక్టర్ ప్రవళికకు కన్నీటి వీడ్కోలు

మణుగూరులో అంతిమ సంస్కారాలు..
నివాళులర్పించిన
కార్మికులు, ఉద్యోగులు
ఖమ్మం రీజియన్‌లో బస్సుల బంద్
విధులు బహిష్కరించిన ఉద్యోగులు
రాష్ట్రవ్యాప్తంగా నల్లబ్యాడ్జీలతో నిరసన
కండక్టర్ మృతిపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి
ప్రవళికపై దాడికి పాల్పడిన
మహిళపై హత్య కేసు నమోదు



ప్రజా దీవెన, మణుగూరు : ప్రయాణికురాలి దాడిలో గాయపడి, చికిత్స పొందుతూ మృతి చెందిన కండక్టర్ గుండ్ల ప్రవళికకు ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు కన్నీటి వీడ్కోలు పలికారు. తమతో కలిసి పనిచేసిన కండక్టర్ ఇక లేదంటూ సహ ఉద్యోగినులు కన్నీటిపర్యంతమయ్యారు. గతనెల 25న చిల్లర డబ్బుల విషయమై గొడవపడిన ప్రయాణికురాలు బస్సులో నుంచి తోసేయడంతో తీవ్రంగా గాయపడిన ప్రవళిక.. మంగళవారం రాత్రి మృతి చెందిన విషయం తెలిసిందే. ప్రవళిక మృతదేహాన్ని హైదరాబాద్ నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మ ణుగూరుకు తీసుకురాగా.. కుటుంబసభ్యులు, తోటి కార్మికులు ఘనంగా నివాళులర్పించారు. ప్రవళిక మృతదేహాన్ని తొలుత మణుగూరు డిపో వద్ద సందర్శనకు ఉంచగా ఆర్టీసీ ఖమ్మం ఆర్ఎం సరిరామ్‌తో పాటు పలువురు ఆర్టీసీ ఉన్నతోద్యోగులు సంతాపం తెలిపారు. 'తల్లీ.. ప్రవల్లికా.. లే అమ్మా.. నాకు ఇంకెవ్వరు ఉన్నారమ్మా.. ఒంటరి దాన్ని చేసి వెళ్లిపోయావా' అంటూ ప్రవళిక తల్లి విజయలక్ష్మి గుండెలవిసేలా రోదించారు. ఇతర కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, పలువురు కాంగ్రెస్ నాయకులు ప్రవళిక మృతదేహం వద్ద నివాళులర్పించారు. అమర్ రహే ప్రవళిక అమర్ ర హే, వీ వాంట్ జస్టిస్ అంటూ కార్మికులు నినాదాలు చేశారు. వందలాది మంది కార్మికులు, ప్రవళిక కుటుంబ సభ్యుల కన్నీటి మధ్య అంతిమయాత్ర నిర్వహించి.. మణుగూరు శివారులోని కట్టుమల్లారం వద్ద అంత్యక్రియలు చేశారు. కాగా, ప్రవళిక మృతికి సంతాపంగా ఖమ్మం రీజియన్‌లో బుధవారం ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగులు, కార్మికులు విధులు బహిష్కరించి బస్సుల బంద్ నిర్వహించారు. ఉదయం నుంచే ఖమ్మం రీజియన్ పరిధిలోని 7డిపోల వద్ద ఆందోళనకు దిగారు. ప్రవళిక మృతికి కారకురాలైన మహిళను కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. ప్రవళిక కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులపై దాడులను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఖమ్మం రీజియన్‌లో రోజూ 515 బస్సులు నడుస్తుండగా.. బుధవారం 37సర్వీసులే నడిచాయి. మధ్యాహ్నం తర్వాత సర్వీసులను పునరుద్ధరించామని అధికారులు తెలిపారు.

తండ్రి చనిపోయాక.. కండక్టర్‌గా..

మణుగూరు డిపోలో ఫిట్టర్‌గా పని చేసే నాగరాజు పది నెలల క్రితం మృతి చెందారు. కారుణ్య నియామకం కింద ఆయన కూతురు బీఈడీ చదివిన ప్రవళికకు కండక్టర్‌గా ఉద్యోగం వచ్చింది. మణుగూరు డిపోలో కండక్టర్‌గా పనిచేస్తున్న ఆమె ఓ మహిళా ప్రయాణికురాలి చేతిలో దాడికి గురై, పది రోజుల పాటు ఆస్పత్రిలో చికిత్స పొంది మరణించింది. ప్రస్తుతం తల్లితో కలిసి మణుగూరులో అద్దె ఇంట్లో ఉంటున్న ప్రవళిక త్వరలోనే ఓ ఇల్లు కొనుక్కోవాలని, ఆతర్వాత పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంది. ఇంతలోనే ఇంతటి దారుణం జరగడంతో కుటుంబసభ్యులు దుఃఖసాగరంలో మునిగిపోయారు. ప్రవళిక మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రవళిక కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని బుధవారం ఓ ప్రకటనలో హామీ ఇచ్చారు. కాగా, మహిళా కండక్టర్‌పై దాడికి పాల్పడ్డ బానోతు మౌనికపై తొలుత హత్యాయత్నం కేసు నమోదు చేసిన పోలీసులు.. తాజాగా హత్య కేసు నమోదు చేశారు.

ప్రవళిక తల్లికి ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు

ఆర్టీసీ తరఫున రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా
బ్యాంకు నుంచి రూ.కోటి బీమా: మంత్రి పొన్నం

ప్రయాణికురాలి దాడిలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన కండక్టర్ ప్రవళిక కుటుంబానికి అండగా ఉంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. ఉస్మానియా మార్చురీలో ఉన్న ప్రవళిక మృతదేహాన్ని బుధవారం ఆయన సందర్శించి నివాళులర్పించారు. మృతురాలి తల్లి విజయలక్ష్మిని ఓదార్చారు. ప్రభుత్వం తరఫున సాయం అందజేస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డితో కలిసి మంత్రి మీడియాతో మాట్లాడారు. మృతురాలి తల్లి విజలక్ష్మికి ఉద్యోగం ఇవ్వడంతోపాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, ప్రభుత్వం, ఆర్టీసీ నుంచి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ప్రకటించారు. అలాగే, బ్యాంకు నుంచి రూ.కోటి ప్రమాద బీమా అందిస్తామని చెప్పారు. కండక్టర్ మృతికి కారణమైన మహిళపై హత్య కేసు నమోదైందని, చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. సిబ్బంది పనితీరుపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఉన్నతాధికారులు ఫిర్యాదు చేయాలే తప్ప ఇలా దాడులకు పాల్పడటాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రయాణికులు సంయమనంతో వ్యవహరిస్తూ ఆర్టీసీకి సహకరించాలని కోరారు. మహిళా కండక్టర్ ప్రవళిక మృతి పట్ల ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆరోగ్యం మెరుగుపడి తిరిగి విధులకు హాజరవుతారని భావించామని, ఇలా జరగడం బాధాకరమన్నారు. సిబ్బందిపై ఈ తరహా దాడులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న, యూనియన్ నేతలు గోపాల్, రఘు తదితరులు ప్రవళిక మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

సదర్ సమ్మేళనం సంస్కృతి సంప్రదాయం

మొదటి పేజీ తరువాయి

ఉందని కొనియాడారు. నగరంలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు వివిధ ప్రాంతాల నుంచి నగరానికి వచ్చిన వారిని ఆదరించడంలో యాదవులు కీలక పాత్ర పోషించారని అన్నారు. యాదవుల ఆత్మగౌరవం, హక్కులను కాపాడే బాధ్యత తనదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కులగణన నిర్వహించి, జనాభా నిష్పత్తికి అనుగుణంగా అన్ని వార్గాలకు వాటా కల్పించాలన్న లక్ష్యంతో ముందుకెళ్తున్నామని తెలిపారు. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు మూసీ అభివృద్ధి, మెట్రో విస్తరణ, భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణం వంటి కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి యాదవులు సహకరించాలని కోరారు. యాదగిరి గుట్ట గోశాలలో గోవుల సంరక్షణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. మంత్రివర్గ సమావేశాన్ని వాయిదా వేసుకుని మరీ సదర్ వేడుకలకు హాజరయ్యానంటే యాదవులపై తనకున్న అభిమానమే కారణమని సీఎం అన్నారు.

పశుసంపదతోనే గ్రామీణ ఆర్థికాభివృద్ధి

పశుసంపద అభివృద్ధితోనే వ్యవసాయం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సదర్ ఉత్సవాలకు రాష్ట్ర పండగ హోదా కల్పించి, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ఏటా ప్రోత్సహిస్తుందని చెప్పారు. బిహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ మాట్లాడుతూ.. యాదవ సమాజం ఎప్పుడూ అన్యాయం, అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడుతుందని అన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎలాంటి పరిస్థితుల్లోనైనా పోరాడతామని స్పష్టం చేశారు. యాదవ సమాజం ఐక్యత దేశవ్యాప్తంగా విస్తరించాలని ఆయన ఆకాక్షించారు. హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న సదర్ ఉత్సవాలు దేశానికే ప్రత్యేకమని ఉత్తర్‌ప్రదేశ్ ఎంపీ ధర్మేందర్ యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్ర పండగగా గుర్తించిన సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. సదర్ వేడుకలు హైదరాబాద్‌కు ప్రత్యేక శోభను తీసుకొస్తున్నాయని అన్నారు.

ఆకట్టుకున్న దున్నపోతుల విన్యాసాలు..

శ్రీ కృష్ణ సదర్ సమ్మేళనం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఇందిరాపార్కువద్ద నిర్వహించిన సదర్ వేడుకలు వైభవంగా జరిగాయి. జంటనగరాల్లోని పలు ప్రాంతాల నుంచి యాదవులు ప్రత్యేకంగా అలంకరించిన దున్నపోతులను బ్యాండ్ మేళాలు, డప్పువాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకొచ్చారు. దున్నపోతుల విన్యాసాలు, మహిళల కోలాటాలు, బోనాలు, గిరిజన నృత్యాలు, వివిధ కళారూపాల ప్రదర్శనలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా యాదవ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రులు శ్రీహరి, వివేక్, ఎంపీలు అనిల్‌కుమార్ యాదవ్, మల్లు రవి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, జమ్ముకశ్మీర్ ఎంపీ లాల్‌సింగ్, పలువురు ప్రజాప్రతినిధులు, శ్రీకృష్ణ సదర్ సమ్మేళన్ ఉత్సవ కమిటీ చైర్మన్ అంజన్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు తెలంగాణ క్యాబినెట్

ప్రజా దీవెన, హైదరాబాద్ : రాష్ట్ర మంత్రివర్గం గురువారం సమావేశం కానుంది. సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలోని ఆరో అంతస్తులో ఈ సమావేశం జరగనుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్‌జాజు బుధవారం ఒక నోట్‌ను జారీ చేశారు. కాగా, క్యాబినెట్ భేటీకి ముందు.. గురువారం మధ్యాహ్నం 3 గంటలకు మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా సమావేశమవుతారని, అనంతరం మంత్రివర్గ సమావేశంలో పాల్గొంటారని అధికార వర్గాల ద్వారా తెలిసింది. ఈ సమావేశంలో ప్రధానంగా డిసెంబరు 7, 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించ తలపెట్టిన ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 నిర్వహణ, ఏర్పాట్లపై చర్చించనున్నారు. ఇందుకు సంబంధించి జరుగుతున్న పనులు, ఎప్పటివరకు పూర్తవుతాయనే దానితోపాటు పలు వివరాలను అధికారుల నుంచి ఆరా తీయనున్నారు. అలాగే సమ్మిట్ నిర్వహణకు సంబంధించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించాలని నిర్ణయించిన ప్రచార కార్యక్రమాలు, ముందస్తు కార్యక్రమాలపై చర్చిస్తారు. వీటితోపాటు ఏయే దేశాల నుంచి పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది, ఆహ్వానాలను పంపించే విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు సహా పలు విషయాలు ప్రస్తావనకు రానున్నాయి.

కరువు పరిస్థితులపై చర్చ..

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు, భూగర్భ జలాలు తగ్గిపోతున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై మంత్రివర్గ సమావేశంలో మాట్లాడనున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 365 కరువు మండలాలను ప్రకటించినందున కేంద్రం నుంచి కోరిన రూ.20 వేల కోట్ల ఆర్థిక సాయం, ఉపాధి హామీ పని కల్పించే విషయాలపై ప్రధానంగా చర్చించనున్నారు. మంగళవారం ఒక్కరోజే ఉపాధి హామీ పనికి రాష్ట్ర వ్యాప్తంగా 5లక్షల మందికి పైగా హాజరయ్యారు. దీంతో పని కల్పించే ఈ అంశంపై కేంద్రంతో చర్చలు జరపడంపై మాట్లాడనున్నారు. ఇక మార్చి 16న ప్రారంభమైన 3వ శాసనసభ 8వ సమావేశాన్ని అక్టోబరు 31న ప్రోరోగ్ చేస్తూ గవర్నర్ ఉత్తర్వులు జారీ నేపథ్యంలో.. పలు కీలక అంశాలపై ప్రభుత్వం ఆర్డినెన్సులు తీసుకువచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆర్డినెన్స్‌లు తీసుకువచ్చే అంశాలు, అందుకు కారణాలపై క్యాబినెట్‌లో చర్చించవచ్చని సమాచారం. దీంతోపాటు రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తరభాగంలో భూసేకరణ పరిహారంలో రాష్ట్ర వాటా కోసం ఇటీవల తీసుకున్న రుణానికి సంబంధించిన ఫైలు కూడా క్యాబినెట్ ముందుకు రానుందని తెలిసింది.

యూనిఫామ్స్‌పై విద్యార్థుల అభిప్రాయాలు తీసుకోండి

అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్

ప్రజా దీవెన, హైదరాబాద్ : వివిధ శాఖల పరిధిలోని ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్లు, పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వం అందించిన యూనిఫారాలపై వారినుంచి అభిప్రాయాలు సేకరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గతంతో పోలిస్తే.. ఈసారి ఎంతో నాణ్యమైన యూనిఫారాలు, ఆకర్షణీయమైన రంగులు, డిజైన్లతో అందజేశామని తెలిపారు. ఆయా రంగులు, డిజైన్లపై విద్యార్థుల అభిప్రాయాలు సేకరించాలని, తద్వారా భవిష్యత్తులో ఎక్కువ మంది విద్యార్థులు కోరుకునే రంగులు, డిజైన్లకు ప్రాధాన్యం ఇవ్వవచ్చని అన్నారు. విద్యార్థులకు యూనిఫారాలు, కిట్ల పంపిణీపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా.. యూనిఫారాలతోపాటు టైలు, బెల్టులు, ఐడీ కార్డులు, షూలు, సాక్సులు, ప్లేట్లు, గ్లాసులు, కటోరాలు, కార్పెట్లు, స్కూల్ బ్యాగుల పంపిణీ దాదాపు పూర్తయిందని అధికారులు సీఎంకు తెలిపారు. ఒకటి రెండు సంస్థల పరిధిలో కొన్ని వస్తువుల పంపిణీ 95 శాతం వరకు పూర్తయిందని చెప్పారు. అయితే ఆ వస్తువుల పంపిణీని కూడా సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వచ్చే ఏడాదికి విద్యార్థులకు అందజేసే యూనిఫారాలు, ఇతర సామగ్రికి సంబంధించి విధి విధానాలను (ఎస్‌వోపీ) రూపొందించాలని సూచించారు. పాఠశాలలు తెరిచిన రోజునే మొత్తం వస్తువులు అందేలా ఇప్పటినుంచే కార్యాచరణ రూపొందించాలన్నారు.

భరోసా పేరిట ఫేక్ మెసేజ్‌లు

సీఎం పేరుతో 2.73 లక్షల మంది రైతులకు మెసేజ్‌లు

బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్లు సందేశాలు

తమకు సంబంధం లేదని వ్యవసాయశాఖ ప్రకటన

ప్రజా దీవెన, హైదరాబాద్ : "తెలంగాణ రైతాంగానికి నమస్కారం. రైతుభరోసా కింద ప్రతి సంవత్సరం ఎకరాకు ఇచ్చే మొత్తాన్ని రూ. 12 వేలకు పెంచాం. తదనుగుణంగా మీ బ్యాంకు ఖాతాలో రూ. 7,500 జమయ్యాయి.. మీ సీఎం రేవంత్ రెడ్డి" అంటూ బుధవారం తెల్లవారుజామున వరంగల్ జిల్లా చెన్నారావుపేటలోని ఒక రైతుకు ముఖ్యమంత్రి పేరుతో ఓ టెక్స్ట్ మెసేజ్ వచ్చింది. దీంతో తన ఖాతాలో డబ్బులు పడ్డాయేమోనని తనిఖీ చేసుకోగా నయాపైసా జమ కాలేదు. సాయంత్రం వరకు వేచి చూసి ఏఈవోను ఆరా తీయగా.. రైతుభరోసాపై ప్రభుత్వం నుంచి తమకెలాంటి ఆదేశాలు రాలేదని చెప్పడంతో సదరు రైతు మిన్నకుండిపోయారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2,73,128 మంది రైతులకు ఇదే తరహా సందేశాలు రావడంతో.. "మెసేజ్‌లు వచ్చాయి.. డబ్బులు రాలేదు" అని రైతులు ఆందోళనకు గురయ్యారు. రైతు భరోసా పథకంపై ముఖ్యమంత్రి పేరిట నకిలీ ఎస్ఎంఎస్‌లు వెళ్లడంతో అన్నదాతలు తీవ్ర గందరగోళానికి గురయ్యారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక ఉత్తర్వులు, సమాచారం వెలువడక ముందే ఏకంగా రెండు లక్షలకు పైగా రైతుల ఫోన్లకు ఒకేసారి సందేశాలు రావడం తీవ్ర కలకలం రేపింది.

సైబర్ విచారణకు డీజీపీకి లేఖ

ఈ ఆకస్మిక మెసేజ్‌ల వ్యవహారంపై స్పందించిన వ్యవసాయశాఖ, తాము ఎవరికీ ఎలాంటి సందేశాలు పంపలేదని స్పష్టం చేసింది. ఈ క్రమంలో సందేశాల మూలం, వాటిని పంపిన వ్యక్తులు లేదా ఏజెన్సీలు, సంస్థలను గుర్తించడానికి సైబర్ క్రైమ్ విభాగంతో సమగ్ర విచారణ జరిపించాలని ఆ శాఖ డైరెక్టర్ బి. గోపి, డీజీపి సీవీ ఆనంద్‌కు బుధవారం లేఖ రాశారు. రైతులకు అధికారికంగా సమాచారం పంపించేందుకు "సీడాక్" (సి-డీఏసీ) ఎస్ఎంఎస్ సర్వీస్ పోర్టల్‌ను వ్యవసాయశాఖ వినియోగిస్తోందని, అయితే ప్రస్తుతం రైతులకు చేరిన సందేశాల తరహాలో ఎలాంటి మెసేజ్‌లు పంపలేదని వివరించారు. సీడాక్ పోర్టల్‌తో పాటు వ్యవసాయశాఖ పేరును దుర్వినియోగం చేస్తూ అనధికారికంగా ఈ సందేశాలను పంపినట్లు అనుమానం వ్యక్తం చేశారు. సందేశాలు పంపిన గేట్‌వే, ఎస్ఎమ్మెస్ సెండర్ ఐడీ, ట్రాన్స్‌మిషన్ లాగ్స్ వంటి సాంకేతిక వివరాలను సేకరించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి చర్యల వల్ల శాఖ విశ్వసనీయతతో పాటు పథకం ప్రతిష్ఠ దెబ్బతినే ప్రమాదం ఉన్నదని వ్యవసాయ శాఖ పేర్కొంది. ఈ వ్యవహారాన్ని అత్యవసరంగా పరిగణించి విచారణ ప్రారంభించాలని డీజీపీని కోరింది.

7 గంటల్లో రూ.7.80 కోట్లు స్వాహా

82 లావాదేవీల్లో కొట్టేసిన సైబర్ నేరగాళ్లు.. ఆర్థిక సంస్థలను టార్గెట్ చేస్తున్న ముఠా

గంటల వ్యవధిలో దేశవ్యాప్తంగా ఏటీఎంలు, చెక్‌ల ద్వారా నగదు విత్‌డ్రా

ప్రజా దీవెన, హైదరాబాద్ : ప్రైవేట్ ఆర్థిక సంస్థలను టార్గెట్ చేస్తున్న సైబర్ నేరగాళ్లు అదను చూసి కోట్లు కొట్టేస్తున్నారు. మాదాపూర్‌లోని స్పందన స్ఫూర్తి ఫైనాన్షియల్ సంస్థ బ్యాంకు ఖాతా వివరాలు తెలుసుకున్న సైబర్ నేరగాళ్ల ముఠా ఈనెల 1న ఆ కంపెనీ ఖాతా నుంచి కేవలం 7గంటల్లో 82 లావాదేవీలతో రూ. 7.80 కోట్లు దోచేశారు. ఒకటో తేదీన ఉదయం 10.18 నిమిషాలకు కంపెనీ బ్యాంకు ఖాతా నుంచి ముందుగా ఒక రూపాయి బదిలీ చేశారు. వెంటనే రూ.లక్షతో బోణీ కొట్టి నిమిషాల వ్యవధిలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న మ్యూల్ ఖాతాలకు 82 లావాదేవీల్లో మొత్తం రూ. 7.80 కోట్లు బదిలీ చేశారు. తమ కంపెనీ బ్యాంకు ఖాతాను హ్యాక్ చేశారని సాయంత్రానికి గుర్తించిన సంస్థ ప్రతినిధులు వెంటనే బ్యాంకు అధికారులను అప్రమత్తం చేసి, సైబర్ క్రైం సెంట్రల్ పోర్టల్‌లో తొలుత ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత సైబర్ సెక్యూరిటీ బ్యూరోకి ఫిర్యాదు చేశారు. స్పందన స్ఫూర్తి కంపెనీ ఆర్థిక సేవలకు సంబంధించి వాడుతున్న సురక్షితమైన యాప్‌లోకి సైబర్ నేరగాళ్లు చొరబడ్డారని, వరుస లావాదేవీల ద్వారా డబ్బు బదిలీ చేసుకుంటూ వెళ్లారని, కొద్ది గంటల్లోనే కొల్లగొట్టిన డబ్బును దేశవ్యాప్తంగా ఏటీఎంల నుంచి, బ్యాంకులో చెక్‌ల ద్వారా విత్‌డ్రా చేసి ఆపై క్యాష్ డిపాజిట్ ఏటీఎంల ద్వారా షెల్ కంపెనీలకు మళ్లించారని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు తెలిపారు. నేరం జరిగిన వెంటనే ఫిర్యాదు వస్తే బ్యాంకు ఖాతాల్లో ఉన్న డబ్బును ఆపే అవకాశం ఉంటుందని, ఈ కేసులో చాలా ఎక్కువ సమయం గడవడంతో డబ్బును నేరగాళ్లు విత్‌డ్రా చేసుకుంటూ వెళ్లారని, తెలంగాణలోని రెండు మ్యూల్ ఖాతాల నుంచి సైతం డబ్బు విత్‌డ్రా అయినట్లు గుర్తించామని బ్యూరో అధికారులు తెలిపారు.

బడులు ఒంటి పూట.. ఐటీ ఇంటి బాట!

'ఎల్‌నినో'తో రాష్ట్ర ప్రభుత్వ యోచన!

సంక్రాంతి నుంచి ఐటీ ఉద్యోగులకు 'వర్క్ ఫ్రం హోం'!

ప్రజా దీవెన, హైదరాబాద్ : ఎల్‌నినో ప్రభావం, నీటి కొరత ఊహించని పరిణామాలకు దారితీస్తున్నాయి. సాగు, తాగునీటికీ కటకట తలెత్తుతున్న పరిస్థితిలో విద్యార్థుల చదువుపైనా ప్రభావం చూపుతున్నాయి. పాఠశాలలు, కాలేజీల హాస్టళ్లకు అనుకోని సెలవులు తెచ్చిపెడుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా బడుల సమయాల్లోనూ మార్పులు తెచ్చిపెట్టే పరిస్థితికి దారితీస్తున్నాయి. తీవ్రమైన నీటి కొరతతో ఇప్పటికే హైదరాబాద్‌లోని మాదాపూర్, గచ్చిబౌలి, కొండాపూర్, హైటెక్ సిటీ, కూకట్‌పల్లి ప్రాంతాల్లోని అనేక కార్పొరేట్ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలు విద్యార్థులకు 'నీళ్ల' సెలవులు ప్రకటించాయి. పిల్లలను తీసుకెళ్లాలని తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చాయి. ఈ సెలవుల్లో ఆన్‌లైన్ తరగతులు నిర్వహిస్తామని వెల్లడించాయి. అయితే సదరు పాఠశాలలు, కాలేజీలను తిరిగి ఎప్పుడు తెరుస్తారనేది చెప్పలేదు. హైదరాబాదులో 33 విద్యాసంస్థలు తీవ్ర నీటి కొరత ఎదుర్కొంటున్నట్టు విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. నీటి సమస్య డిసెంబరులో మరింత పెరిగే అవకాశం ఉండటంతో.. ఒంటిపూట బడులు పెట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు సమాచారం. మరోవైపు ఐటీ ఉద్యోగులకూ ఇంటి నుంచే పని విధానాన్ని అమలు చేసేలా సంస్థలకు సూచించాలనీ యోచిస్తున్నట్టు తెలిసింది.

హైదరాబాద్, పరిసరాల్లో ఉధృతమైన నీటి కొరత

ఎల్‌నినో ప్రభావం, వర్షాభావంతో.. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే సాధారణానికి మించి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. భూగర్భ జలమట్టాలు పడిపోతున్నాయి. హైదరాబాద్‌లో పరిస్థితి మరింత దారుణంగా మారింది. వేసవి తరహాలో ఎక్కడ చూసినా నీటి ట్యాంకర్లే కనిపిస్తున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో నీటి కొరత నెలకొందని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. డిసెంబరులో నీటి కొరత మరింత పెరుగుతుందని, ఉష్ణోగ్రతలూ అధికంగా నమోదవుతాయని అంచనాలు ఉన్నాయి. దీనితో విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా.. వేడి ఎక్కువ ఉన్న జిల్లాల్లో ఒంటి పూట బడులు పెట్టాలన్న దిశగా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు తెలిసింది. జూనియర్ కాలేజీల వేళలూ మార్చాలని భావిస్తున్నట్టు సమాచారం. డిగ్రీ, ఇతర ఉన్నతస్థాయి కోర్సుల విద్యార్థులకు కోవిడ్ నాటి తరహాలో.. ఆన్‌లైన్ బోధన అమలు చేయాలన్న అంశాన్నీ పరిశీలిస్తున్నట్టు తెలిసింది. నీటి కొరత ప్రభావం ప్రైవేట్ హాస్టళ్లకే పరిమితం కాలేదు. రాష్ట్రంలోని పలు విశ్వవిద్యాలయాలు, కాలేజీలు విద్యా సంవత్సరాన్ని కుదించడం లేదా ఆన్‌లైన్ బోధనకు మారడం వంటి పరిస్థితిని ఎదుర్కోవాల్సి రావచ్చని అధికార వర్గాలు చెబుతున్నాయి. రాబోయే నీటి సంక్షోభంతో విద్యార్థులు ఇబ్బంది పడకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని, విద్యా సంవత్సరాన్ని కుదించే అవకాశంతో పాటు ఆన్‌లైన్ తరగతులనూ పరిశీలిస్తున్నామని ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి పేర్కొనడం గమనార్హం.

ఒకరు సంచులు మోస్తారు మరొకరు చెప్పులు మోస్తారు

కాంగ్రెస్ సంచులు మోసే పార్టీ !

బీజేపీ చెప్పులు మోసే పార్టీ!!

ముఖ్యమంత్రి రేవంత్‌ను ప్రియాంక బౌన్సర్లు నెట్టివేస్తున్నరు!

అమిత్‌షా ముందు బౌన్సర్‌లా కేంద్రమంత్రి బండి పరుగులా?

తనకన్నా చిన్నోడైన అమిత్‌షా కాళ్లకు రాంచందర్‌రావు దండాలా?

ఆ పార్టీలను నమ్మితే ఢిల్లీ, గుజరాత్‌లకు తెలంగాణను అమ్మేస్తరు

తెలంగాణభవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక



ప్రజా దీవెన, హైదరాబాద్ : తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఢిల్లీ పెద్దల ముందు తలవంచుతున్నారని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్ర హకుల కంటే తమ రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తూ తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీ నాయకత్వాల ముందు తాకట్టు పెడుతున్నారని మండిపడ్డారు. ఢిల్లీలో ప్రియాంకగాంధీ భద్రతా సిబ్బంది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని పకకు నెట్టేసిన ఘటనను ప్రస్తావిస్తూ.. 'ఆయనకు కాంగ్రెస్‌లో ఇచ్చే గౌరవం ఏందో ఈ ఘటనతోనే తేలిపోయింది' అని వ్యాఖ్యానించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రారావు తనకంటే వయసులో చిన్నవాడైన అమిత్‌షా కాళ్లకు నమసరించాల్సిన పరిస్థితి రావడం రాష్ట్ర ఆత్మగౌరవాన్ని దిగజార్చడమేనని కేటీఆర్ దుయ్యబట్టారు. అమిత్‌షా పర్యటనలో బండి సంజయ్ బౌన్సర్‌లా వ్యవహరించారంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌ను సంచులు మోసే పార్టీగా, బీజేపీని చెప్పులు మోసే పార్టీగా అభివర్ణించారు. తెలంగాణ ప్రయోజనాల కంటే అధిష్ఠానాల ఆదేశాలకే ప్రాధాన్యం ఇస్తున్నాయని విమర్శించారు. ఢిల్లీ నాయకుల పర్యటనలు, సమావేశాలు తప్ప రాష్ట్రానికి కొత్త మెట్రో విస్తరణలు, జాతీయ ప్రాజెక్టులు, దవాఖానలు, కళాశాలలు, పాఠశాలలు, అదనపు ఆర్థిక నిధులు ఏవీ తీసుకురాలేకపోయారని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో బుధవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకుడు అవుకు దామోదర్‌రెడ్డి తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరగా, కేటీఆర్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీలపై విమర్శలు గుప్పించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీ నాయకుల ముందు తాకట్టు పెట్టే కాంగ్రెస్, బీజేపీలకు ప్రజలే తగిన సమాధానం చెప్తారని హెచ్చరించారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడే శక్తి బీఆర్ఎస్‌కే ఉన్నదని, కేసీఆర్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

అమిత్ షా వచ్చి ఏం ఇచ్చారు?

ఢిల్లీ నేతల పర్యటనలతో తెలంగాణకు ఒరిగిందేమీ లేదని కేటీఆర్ మండిపడ్డారు. 'అమిత్ షా తెలంగాణకు వచ్చి చేతులూపుతూ వెళ్లడం తప్ప రాష్ట్రానికి ఒక ప్రాజెక్టునైనా తీసుకొచ్చారా? మెట్రో విస్తరణ, జాతీయ ప్రాజెక్టులు, జాతీయ స్థాయి విద్యాసంస్థలు, దవాఖానలు పాఠశాలలు, కళాశాలలు లేదా ప్రత్యేక నిధులు ఏమైనా సాధించారా?' అని ప్రశ్నించారు. రాష్ట్రానికి రావాల్సిన హకులు, నిధులు, ప్రాజెక్టుల కోసం కేంద్రాన్ని నిలదీయాల్సిన రాష్ట్ర నాయకులు తమ వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం పెద్దల ముందు మోకరిల్లుతున్నారని విమర్శించారు. ఇటీవలి అమిత్ షా హైదరాబాద్ పర్యటనలో బండి సంజయ్ వ్యవహరించిన తీరును తప్పుబట్టారు. కేంద్ర మంత్రిగా ఉండాల్సిన గౌరవాన్ని పకనపెట్టి బౌన్సర్‌లా వ్యవహరించారని, కరీంనగర్ ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టాల్సిన నాయకుడు ఇలా చేయడం సరికాదన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రారావు వయసులో ఆరేం డ్లు చిన్నవాడైన అమిత్ షా కాళ్లు మొక్కి, అంతటి విధేయత చూపడం ఎందుకని నిలదీశారు.

ఢిల్లీలో రేవంత్‌రెడ్డికి అవమానకర పరిస్థితి

ఢిల్లీలో ప్రియాంకాగాంధీతో సమావేశం సందర్భంగా రేవంత్‌రెడ్డిని ఆమె భద్రతా సిబ్బంది నెట్టివేశారని కేటీఆర్ ఆరోపించారు. అందుకు సంబంధించిన వీడియో అంశాన్ని ప్రస్తావించారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రికి ఎంపీ స్థాయి నాయకురాలి వద్ద ఇలాంటి పరిస్థితి ఎదురుకావడం ఏమిటని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి పరిపాలనను గాలికొదిలి ఢిల్లీ పెద్దల చుట్టూ తిరగడానికే ప్రాధాన్యమిస్తున్నారని విమర్శించారు. 'రేవంత్‌రెడ్డి ఈఎంఐ ముఖ్యమంత్రి. ఢిల్లీ పర్యటనలతోనే పాలన సాగిస్తున్నారు' అని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు తీసుకురాకుండా రాజకీయ ప్రయోజనాల కోసం ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారని ఆరోపించారు. భూ దందాలు, కమీషన్ల కోసమే ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ రేవంత్ పంచన చేరారని ఆరోపించారు. కేసీఆర్‌ను చూసి నాడు బీఆర్ఎస్‌ను గెలిపించారే తప్ప, రేవంత్‌రెడ్డిని చూసి ఎవరూ ఓటు వేయలేదని పేర్కొన్నారు.

కాళేశ్వరంపై కక్ష.. పాలమూరుపై పగ

తెలంగాణ రైతాంగానికి సాగునీరు అందించాల్సిన ప్రభుత్వం.. కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్షపూరితంగా, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని కేటీఆర్ ఆరోపించారు. నీళ్లు ఉన్నా రైతులు, ప్రజలకు అందించలేని, బొగ్గు ఉన్నా విద్యుత్తును ఉత్పత్తి చేయలేని పరిస్థితి ఏర్పడిందని ధ్వజమెత్తారు. రైతులు, మహిళలు, పేదలు, ఉద్యోగులు ఇలా అన్ని వర్గాలనూ ఇబ్బందుల్లోకి నెట్టిన ప్రభుత్వంగా కాంగ్రెస్ నిలిచిందని మండిపడ్డారు.

కాంగ్రెస్ నిర్లక్ష్యంతో హైదరాబాద్‌లో తాగునీటి సమస్య

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే హైదరాబాద్‌లో మళ్లీ తాగునీటి సమస్య తలెత్తుతున్నదని కేటీఆర్ విమర్శించారు. నగర జనాభా భవిష్యత్తులో మరింత పెరిగినా తాగునీటి కొరత రాకుండా కేసీఆర్ ప్రభుత్వం ముందుచూపుతో మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ ప్రాజెక్టులను నిర్మించిందని గుర్తుచేశారు. హైదరాబాద్‌కు నిరంతర తాగునీటి సరఫరా ఉండేలా దీర్ఘకాలిక ప్రణాళికలు అమలుచేసిందని చెప్పారు. నీటి వనరులు, ప్రాజెక్టులు అందుబాటులో ఉన్నప్పటికీ వాటిని సక్రమంగా వినియోగించుకోలేకపోవడం కాంగ్రెస్ అసమర్థతకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. కేసీఆర్ పాలనలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేదని, ఇప్పుడు మళ్లీ జనరేటర్లు, ఇన్వెర్టర్లపై ఆధారపడాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని కేటీఆర్ ప్రశ్నించారు. కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి వంటి భారీ ప్రాజెక్టులు నిర్మించినా వాటిని సక్రమంగా వినియోగించుకోలేకపోతున్నారని విమర్శించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే రాజకీయాలకంటే రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఆలోచించాలని, కమీషన్లకు ప్రాధాన్యం ఇచ్చే నాయకత్వాన్ని కాకుండా కేసీఆర్ నాయకత్వాన్ని తిరిగి బలపరచాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

హామీలపై ఇప్పుడు ఏం సమాధానం చెబుతారు?

ఎన్నికల హామీలను అమలుచేయకుండా కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తున్నదని కేటీఆర్ ధ్వజమెత్తారు. మూడు నెలల్లో హామీలన్నీ అమలు చేస్తామన్న నాయకులు ఇప్పుడేం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డికి లొల్లి ఎకువ.. విజ్ఞానం తక్కువ అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లతో పోల్చితే ఈ ప్రభుత్వం ఒక ఇటుకైనా పేర్చిందా, ఒక ఇలట్లైనా నిర్మించిందా? అని నిలదీశారు. లక్ష ఇండ్ల నిర్మాణం పేరుతో చేస్తున్న ప్రకటనలు ఆషాఢపు ఆఫర్ల మాదిరిగా ఉన్నాయని దెప్పిపొడిచారు.

భూముల అమ్మకంపై తొందరెందుకు?

మియాపూర్‌లోని 550 ఎకరాల ప్రభుత్వ భూములపై తీర్పు వచ్చిన 24గంటల్లోనే అమ్మేస్తామని రేవంత్‌రెడ్డి ప్రకటించడం వెనుక ఆంతర్యమేందని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే, అధికారిక ఉత్తర్వులు రాకముందే మియాపూర్ భూములను హడావుడిగా విక్రయించేందుకు ఎందుకు ప్రయత్నిస్తున్నదో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి ప్రజా సమస్యల కంటే భూముల లావాదేవీలపైనే ఆసక్తి చూపుతున్నారని విమర్శించారు. విలువైన భూములను కేవలం కమీషన్ల కోసం విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఆ భూములను ప్రజావసరాలకు వినియోగించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీ మేరకు ఉద్యమకారులకు 250 గజాల చొప్పున భూములు పంపిణీ చేయాలని కేటీఆర్ కోరారు. మియాపూర్ భూములను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టే బదులు పేదలకు ఇండ్లు నిర్మించాలని సూచించారు. ఈ 550 ఎకరాల్లో 200 ఎకరాలను పేదల గృహ నిర్మాణానికి, 100 ఎకరాలను అమరవీరుల కుటుంబాలకు, మిగతా భూములను ఉద్యమకారులు, పిల్లల గృహ నిర్మాణం, కళాశాలలు, పారుల కోసం వినియోగించాలని హితవు పలికారు. ప్రజలకు ఉపయోగపడాల్సిన భూములను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడాన్ని సహించబోమని హెచ్చరించారు.

లక్ష డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కట్టిన కేసీఆర్

హైదరాబాద్‌లో కేసీఆర్ ప్రభుత్వం లక్ష డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మించి పేదలకు అందించిందని కేటీఆర్ గుర్తుచేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటివరకు ఒక ఇల్లయినా నిర్మించిందా? అని ప్రశ్నించారు. పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వడం చేతకాకపోయినా, వారి ఇండ్లను కూల్చడంలో మాత్రం ముందున్నదని విమర్శించారు. చెరువుల ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, కానీ అక్రమాల పేరుతో పేదల ఇండ్లను కూల్చడం పరిషారం కాదని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యేలు వివేకానందగౌడ్, మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు.

డీప్‌టెక్ ఆవిష్కరణలకు రాష్ట్రంలో అపార అవకాశాలు

3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు సాంకేతిక ఆవిష్కరణలే కీలకం

పారిశ్రామికవేత్తలు 'ఇన్వెస్ట్ తెలంగాణ' సదస్సులో పాల్గొనాలి: భట్టి

రాష్ట్రాన్ని డీప్‌టెక్ ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దుతాం: శ్రీధర్‌బాబు



ప్రజా దీవెన, హైదరాబాద్ : డీప్‌టెక్ ఆవిష్కరణలకు రాష్ట్రంలో అపార అవకాశాలున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ రంగంలో పరిశోధనలు, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ.. వాటిని ప్రజా జీవితాల్లో మార్పులు తెచ్చే ఉత్పత్తులు, సేవలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. బుధవారం బేగంపేట్‌లోని ఐటీసీ కాకతీయలో నిర్వహించిన ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా 'తెలంగాణ డీప్‌టెక్ లీడర్‌షిప్' సదస్సులో ఆయనతో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేసినప్పుడే సాంకేతిక ఆవిష్కరణలకు నిజమైన సార్థకత లభిస్తుందన్నారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్య సాధనలో సాంకేతిక ఆవిష్కరణలు కీలకపాత్ర పోషిస్తాయని చెప్పారు. రాష్ట్రాన్ని పెట్టుబడులు, పరిశ్రమలకు గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం స్పష్టమైన లక్ష్యాలు, విధానాలతో ముందుకు సాగుతోందన్నారు. 2034-35 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పరిశ్రమలకు అనుకూలమైన విధానాలను రూపొందిస్తున్నామన్నారు. సాఫ్ట్‌వేర్, ఔషధ తయారీ, బయోటెక్నాలజీ, ఏరోస్పేస్, ఇంజనీరింగ్ వంటి విభిన్న రంగాలకు హైదరాబాద్ కేంద్రంగా ఉందని, ఈ సామర్థ్యాలన్నింటినీ సమన్వయం చేసుకున్నట్లయితే డీప్‌టెక్ రంగంలో రాష్ట్రం ప్రపంచ స్థాయి ఆవిష్కరణలకు వేదిక అవుతుందన్నారు. ఏ సాంకేతిక ఆవిష్కరణ అయినా సామాన్య ప్రజలకు, రైతులకు అందుబాటు ధరల్లో ఉండేలా ప్రారంభ దశ నుంచే ప్రణాళికను రూపొందించాలని స్పష్టం చేశారు. డీప్‌టెక్ ఆవిష్కరణలు పరిశోధకులు, సంస్థలకే పరిమితం కాకుండా యువతకు విస్తృత ఉపాధి అవకాశాలను కల్పించాలన్నారు. రాష్ట్రంలో పరిశోధనలు, పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం పెట్టుబడులు పెట్టడంతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఫిక్కీ భారతీయ పారిశ్రామిక రంగం అభివృద్ధికి వందేళ్లుగా విశేష సేవలందిస్తోందని భట్టి ప్రశంసించారు. వచ్చే నెల 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'కు పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, భాగస్వాములు హాజరై రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. తెలంగాణను ప్రపంచ స్థాయి డీప్‌టెక్ ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం, పరిశ్రమలు, సంస్థల సమష్టి భాగస్వామ్యంతోనే ఆర్థిక ప్రగతి సాధ్యమవుతుందని.. సర్కారుతో కలిసి పనిచేసేందుకు ముందుకురావాలని పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలను ఆహ్వానించారు.

స్వదేశీ జిపిఎస్ బలోపేతం

కార్యరంగంలోకి స్వదేశీ జీపీఎస్
దేశీయ నావిగేషన్ వ్యవస్థ బలోపేతం
సరిహద్దుకు ఆవల 1500 కి.మీ పరిధిపై దృష్టి
రవాణా, సముద్రయానంలో కీలకపాత్ర

న్యూఢిల్లీ : స్వదేశీ నేవిగేషన్ వ్యవస్థ బలోపేతం దిశగా కీలక ఆడుగుపడింది. ఇటీ వల జీఎస్ఎల్వి ఎఫ్-16 నింగిలోకి తీసుకెళ్లిన ఎన్వీఎస్-08 నేవిగేషన్ ఉపగ్ర హానికి కక్ష్య పెంపు విన్యాసాన్ని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ విజయవంతంగా చేపట్టింది. నిర్దేశిత జియోసింక్రోనస్ కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. గతంలో ప్రయోగించిన కొన్ని ఉపగ్రహాల్లో తలెత్తిన సాంకేతిక సమస్యలు, ఎన్వీఎస్-02 ప్రయోగం విఫలం కావడంతో నావిక్ వ్యవస్థకు అంతరాయం ఏర్పడింది. ఇప్పుడు ఎన్వీఎస్-03 నిర్దేశిత కక్ష్యకు చేరడం విజయంగా భావిస్తున్నారు. దీంతో నేవిగేషన్ సేవల సామర్థం మరింత పెరగనుంది. నావిక్ వ్యవస్థ ద్వారా భారత భూభాగంతోపాటు సరిహద్దుల వెలుపల సుమారు 1500 కిలోమీటర్ల పరిధిలో కచ్చితమైన సమాచార సేవలు అందనున్నాయి. రవాణా, విమానయానం, సముద్ర ప్రయాణాలు, వాహనాల పర్యవేక్షణకు ఉపయోగపడనుంది.

దేశంలో విద్యుత్ నిల్వకు ఊతం

రూ.14,500 కోట్లతో వీజీఎఫ్ పథకం ద్వారా
92 జీడబ్ల్యూహెచ్ ఎనర్జీ స్టోరేజ్ అభివృద్ధి
2030-31 వరకు పథకం అమలు

న్యూఢిల్లీ: దేశంలో పునరుత్పాదక ఇంధన వనరుల నుంచి ఉత్పత్తయ్యే విద్యుత్‌ను వేగవంతంగా అనుసంధానం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. 92 గిగావాట్ అవర్ (జీడబ్ల్యూహెచ్) గ్రిడ్ స్థాయి విద్యుత్ నిల్వ వ్యవస్థల అభివృద్ధికి రూ.14,500 కోట్లతో కూడిన వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్) పథకానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఐదేళ్ల పాటు (2030-31 ఆర్థిక సంవత్సరం వరకు) ఈ పథకం అమల్లో ఉంటుంది. ఇందులో భాగంగా 30 జీడబ్ల్యూహెచ్ బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్స్, 60 జీడబ్ల్యూహెచ్ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు, 2 జీడబ్ల్యూహెచ్ ఎమర్జింగ్ స్టోరేజ్ టెక్నాలజీలకు మద్దతు ఇవ్వనున్నారు. దేశంలో ఇంకా ప్రారంభంకాని 92 జీడబ్ల్యూహెచ్ ఎనర్జీ స్టోరేజ్ వ్యవస్థల అభివృద్ధికి మద్దతు ఇవ్వడం ఈ పథకం లక్ష్యం. ఇది దేశంలో ప్రస్తుతం ఉన్న గ్రిడ్ స్థాయి నిల్వ సామర్థ్యంలో 170 శాతానికి సమానమైన కొత్త సామర్థ్యాలను సృష్టించడానికి దన్నుగా నిలువనుంది. అలాగే 2031-32 నాటికి 411 జీడబ్ల్యూహెచ్ గ్రిడ్ స్థాయి ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ సామర్థ్యాన్ని చేరుకోవడానికి సహాయపడనుంది.

గణాంక వ్యవస్థ ఆధునికీకరణ

దేశంలోని గణాంక వ్యవస్థను ఆధునికీకరించేందుకుగాను రూ.4,371 కోట్లతో వికసిత్ భారత్ ఇనిషియేటివ్ ఫర్ స్టాటిస్టికల్ ట్రాన్స్‌ఫర్మేషన్, అనలిటిక్స్ అండ్ రీసెర్చ్ (విస్తార్) పథకానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ పథకం ఐదేళ్లపాటు (2030-31) వరకు అమల్లో ఉండనుంది.

దేశీయంగా కీలక ఖనిజాల ప్రాసెసింగ్

కీలక ఖనిజాలైన లిథియం, నికెల్ ప్రాసెసింగ్‌ను ప్రోత్సహించే ఉద్దేశంతో రూ.2,814 కోట్లతో కూడిన పథకానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ పథకం 2030-31 వరకు అమల్లో ఉంటుంది. దేశంలో విలువ జోడింపునకు మద్దతు ఇవ్వడంతోపాటు దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం, వాల్యూ చెయిన్‌ను అభివృద్ధి చేయడం ఈ పథకం లక్ష్యం. ఈ పథకం కింద రెండు లిథియం, రెండు నికెల్ ప్రాసెసింగ్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి అర్హత కలిగిన పెట్టుబడిపై 30 శాతం మూలధన సబ్సిడీ అందిస్తారు. ఒక్కో లిథియం లబ్ధిదారుకు రూ.500 కోట్లు, ఒక్కో నికెల్ లబ్ధిదారుకు రూ.900 కోట్ల గరిష్ఠ మూలధన మద్దతు ఉంటుంది.

ట్రంప్‌నకు ఎదురుదెబ్బ.. మేము కూడా అంటూ కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: అమెరికా మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీకి ఎదురుదెబ్బ తగలడంపై భారత్ నేతలు కూడా ఆసక్తికరంగా చర్చించుకుంటున్నారు. అమెరికాలో డెమోక్రాట్‌ల విజయం కాంగ్రెస్ పార్టీ నేతల్లో కొత్త ఆశలకు చిగురింపచేస్తోంది. భారత్‌లోనూ రాజకీయ మార్పు సాధ్యమేనని కాంగ్రెస్ నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో 'యెస్.. వి కెన్ టూ' (అవును.. మనం కూడా సాధించగలం) అంటూ కాంగ్రెస్ నేతలు ఉత్సాహంగా ఉన్నారు. 2026 నవంబర్ 3న జరిగిన అమెరికా మధ్యంతర ఎన్నికల్లో డెమోక్రాట్‌లు ప్రతినిధుల సభ, సెనేట్ రెండింటిలోనూ మెజారిటీ సాధించారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ స్పందిస్తూ.. అమెరికాలో తాజాగా వచ్చిన మధ్యంతర ఎన్నికల ఫలితాలను ట్రంప్‌నకు వ్యతిరేకంగా వచ్చిన తీర్పుగా అభివర్ణించారు. భారత్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న 'ఒకే దేశం.. ఒకే ఎన్నిక' విధానాన్ని కూడా ఆయన విమర్శించారు. దేశవ్యాప్తంగా లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహిస్తే ప్రభుత్వాలను మధ్యలో ప్రశ్నించే అవకాశం తగ్గుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ అధికార ప్రతినిధి డాక్టర్ శామా మహమ్మద్ అమెరికా ఎన్నికల ఫలితాలపై స్పందిస్తూ.. భారత్‌లోనూ ఇలాంటి రాజకీయ మార్పు త్వరలోనే వస్తుందని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరిచే, ఆర్థిక పరిస్థితులపై తప్పుడు ప్రచారం చేసే ప్రభుత్వాలకు ప్రజలు ఎన్నికల్లో తగిన సమాధానం చెబుతారని పేర్కొన్నారు. అసాధ్యమనుకున్న విజయాలు కూడా ప్రజల మద్దతుతో సాధ్యమవుతాయని వ్యాఖ్యానించారు. 'ఇండియా విల్ సూన్ ఫాలో' (భారత్‌లోనూ త్వరలో ఇదే జరుగుతుంది) అంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.

ఇది నిరసనల జమానా

చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ సరదా వ్యాఖ్య

న్యూఢిల్లీ: ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల రొటేషన్‌పై దాఖలైన ఓ పిటిషన్ విషయంలో సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ సరదా వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంలో నిరసనలు చేపట్టకుండా సుప్రీం కోర్టును ఎందుకు ఆశ్రయించారని సరదాగా ప్రశ్నించారు. ఇటీవల కాలంలో నిరసనలతో దేశరాజధాని మార్మోగిపోతున్న నేపథ్యంలో చీఫ్ జస్టిస్ ఈ కామెంట్స్ చేశారు. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలను కూడా రొటేషన్ చేయాలంటూ పిటిషనర్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో ప్రధాన న్యాయమూర్తి స్పందిస్తూ 'మీరు రాంగ్ నంబర్‌కు ఫోన్ చేసినట్టు ఉన్నారు. ఇది నిరసనలు, ప్రదర్శనల జమానా.. మీరు కూడా అదే మార్గంలో వెళితే బాగుంటుందేమో' అని అన్నారు. దీనిపై పిటిషనర్ తరఫు న్యాయవాది కూడా అంతేసరదాగా స్పందించారు. తమకు అసలు అలాంటి ఉద్దేశమే లేదని చెప్పారు. తమకు గొంతు గరగర కూడా ఉందని చెప్పారు. యూపీ సుల్తాన్‌పూర్‌కు చెందిన జగదీశ్ సింగ్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఎస్టీ, ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గాల కారణంగా కొన్ని కుటుంబాలే లబ్ధి పొందాయని ఆరోపించారు. పంజాయతీ, పురపాలక సంస్థల ఎన్నికల్లో అనుసరిస్తున్నట్టు ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలను రొటేట్ చేసేలా ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. రొటేషన్ విధానం లేకపోవడం ఆర్టికల్ 14, 15, 19లను ఉల్లంఘించడమేనని చెప్పారు. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాలా బాగ్చీ, వీ మోహన మాట్లాడుతూ ఓటింగ్ కులం ఆధారంగానే ఉంటుందని భావించడం తప్పని చెప్పారు. ఎవరికి ఓటేయాలనేది ప్రజల నిర్ణయమేనని చెప్పారు. ఓ నియోజకవర్గం రిజర్వ్ అయినంత మాత్రాన ప్రజల ఓటు హక్కుపై ప్రభావం పడదని అన్నారు. ఎవరికైనా ఓటు వేసే హక్కు ప్రజలకు ఉంటుందని చెప్పారు. జోక్యం చేసుకోలేమని స్పష్టం చేశారు.

అగ్రరాజ్యం అధినేతకు ఆశాభంగం

మధ్యంతర ఎన్నికల్లో డెమోక్రాట్ల ప్రభంజనం
ప్రతినిధుల సభ, సెనేట్ రెండింటిలోనూ పాగా
రిపబ్లికన్ల కంచుకోటలు బద్దలు.. చారిత్రక విజయం
అధికార రిపబ్లికన్ పార్టీకి చెక్
వీటో అంటూ రెడ్ టోపీతో ట్రంప్ పోస్ట్
డెమొక్రాట్లతో కలిసి పనిచేస్తానని ప్రకటన
భారత సంతతి నేతలకు మిశ్రమ ఫలితాలు
సుహాస్, పియా దండియా, అరుణా మిల్లర్ గెలుపు
వివేక్ రామస్వామి, సరితా, మహేశ్ ఓటమి
నా స్పేస్ లేజర్లు పనిచేయలేదనుకుంటా: ఎలాన్ మస్క్
అమెరికన్లు యుద్ధాన్ని వ్యతిరేకించారు: ఇరాన్



న్యూఢిల్లీ : అమెరికా మధ్యంతర ఎన్నికల్లో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రిపబ్లికన్ పార్టీ ఆధీనంలో ఉన్న కాంగ్రెస్పై డెమోక్రటిక్ పార్టీ పట్టుసాధించింది. ప్రతి నిధుల సభతోపాటు సెనేట్లో నూ మెజారిటీ దిశగా స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ట్రంప్ రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత జరిగిన ఈ ఎన్నికలు ఆయన పాలనపై ప్రజాభిప్రాయానికి ప్రతిబింబంగా నిలిచాయి. పెరుగుతున్న నిత్యావసర ధరలు, ఇంధన వ్యయం, దిగుమతులపై సుంకాలు, ఇరాన్తో యుద్ధ పరిణామాలు రిపబ్లికన్లకు ప్రతికూలంగా మారాయి. ప్రభుత్వ విధానాలపై కాంగ్రెస్ మరింత నియంత్రణ విధించాలన్న ప్రజల ఆకాంక్ష డెమోక్రాట్ల విజయానికి దోహదపడింది. బుధవారం భారత కాలమానం ప్రకా రం రాత్రి 3 గంటల వరకు అందిన సమాచారం ప్రకారం సెనేట్లో డెమోక్రాట్లకు 54 స్థానాలు, రిపబ్లికన్లకు 44 స్థానాలు వచ్చాయి. వీటిలో ఇద్దరు స్వతంత్ర సభ్యులు డెమోక్రాట్లతో కలిసి ఉన్నారు. మొత్తం 35 సెనేట్ స్థానాలకు ఎన్నికలు జరగ్గా 33 స్థానాల ఫలితాలు వెల్లడయ్యాయి. ప్రతినిధుల సభలో మొత్తం 435 స్థానాలకు గాను 367 స్థానాల ఫలితాలు తేలాయి. డెమోక్రాట్లు 228 స్థానాల్లో, రిపబ్లికన్లు 139 స్థానాల్లో ఆధిక్యం సాధించారు. మిగిలిన స్థానాల్లో ఓట్ల లెక్కింపు, ఫలికాల ప్రకటన కొనసాగుతు న్నాయి. ఈ ఫలితాలతో రెండు సభల్లోనూ డెమోక్రాట్ల ఆధిపత్యం స్పష్టమైంది. గవర్నర్ ఎన్నికలు జరిగిన రాష్ట్రాల్లోనూ డెమోక్రాట్లు గణనీయమైన విజయాలు నమోదు చేశారు. 39 రాష్ట్రాల ఎన్నికల్లో 34 రాష్ట్రాల ఫలితాలు వెల్లడికాగా డెమోక్రాట్లు 20, రిపబ్లికన్లు 14 స్థానాలు సాధించినట్లు తాజా లెక్కలు వెల్లడించాయి. ఈ ఫలితాలు అమెరికా రాజకీయాల్లోనే కాకుండా అంతర్జాతీయ సంబంధాల్లో "నూ కీలక పరిణామాలకు దారితీయనున్నాయి. ముఖ్యం గా భారత్అమెరికా సంబంధాలపై వీటి ప్రభావం ఎలా ఉండబోతోందన్నది ఆసక్తికరంగా మారింది.

వీటో ప్రయోగిస్తానన్న ట్రంప్

డెమోక్రటిక్ పార్టీ సెనేటైపై ఆధిప త్యం సాధించింది. ప్రతినిధుల సభ లోనూ మెజారిటీ దిశగా దూసు కెళ్తుంది. ఈ నేపథ్యంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వీ టో అధికారాన్ని గుర్తుచేస్తూ సోషల్ మీడియాలో వీటో అనే పదం ఉన్న టోపీని పోస్ట్ చేశారు. డెమోక్రాట్లు కాంగ్రెస్లోని ఏ సభలోనైనా' మెజారిటీ సాధిస్తే, వారు ప్రవేశపెట్టే బిల్లులను తన అధ్యక్షాధికారంతో అడ్డుకుంటానని హెచ్చరించారు. వాణిజ్యం, సరిహద్దు భద్రత, విదేశాంగ విధానం, జాతీయ భద్రత వంటి అంశాల్లో తన విధానాలను కొనసాగిస్తానని స్పష్టం చేశారు.

భారత్-అమెరికా ట్రేడ్లపై ప్రభావం

అమెరికా మార్కెట్ భారత ఎగుమతులకు కీలకం, వస్త్రాలు, కెౌఔషదాలు, ఐటీ సేవలు, ఆటోమొబైల్ విడిభాగాలు, రసాయనా లు, ఆభరణాల రంగాలకు అమెరికా ప్రధాన మార్కెట్ ఉంది. ట్రంప్ ప్రభుత్వం విధిస్తున్న దిగుమతి సుంకాలు భారతీయ ఎగుమతిదా రులకు సవాలుగా మాకాయి. ఈ నేపద్యంలో డెమోక్రాట్ల ఆధిపత్యం వాణిజ్యం చేయనా లపై కొత్త చర్చకు తెరతీయ ఎనుంది. కాంగ్రెస్లో డెమోత్ర ట్ల జలం పెరగడంతో భారత వస్తువులపై సుప్తకాల విధానాన్ని పునఃసమీక్షణ "చాలను ఒత్తిడి పెరిగే అవకాశముంది.

అమెరికాలో పనిచేస్తున్న భారతీయ నిపుణులు, ముఖ్యంగా ఐటీ రంగ ఉద్యోగులపై ఈ ఎన్నికల పలితాల ప్రభావం ఉండవచ్చు. ట్రంప్ ప్రభుత్వం సె చ్1 వరసాలా విషయంలో కఠిన నిబంధనలు తీసుకొన్నింది. కొత్త హెచ్1బి దరఖాస్తులపై లక్ష డాలర్ల ఫీజు విధించి ప్రకటన కూడా భారతీయ నిపుణుల్లో ఆందోళన కలిగించింది.

యుద్ధ నిర్ణయాలకు అడ్డుకట్ట?

ఇరాన్తో యుద్ధం అమెరికా మధ్యంతర ఎన్నికల్లో ప్రధాన చర్చనీయాంశంగా నిలిచింది. యుద్ధం కారణంగా ఇంధన ధరలు పెరగడం, ద్రవ్యోల్బణం తీవ్రతరం కావడం ట్రంప్ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తిని పెంచాయి. అధ్యక్షుడి యుద్ధ అధికారాలపై పరిమితులు విధించాలన్న డిమాండ్ డెమోక్రాట్లలో బలంగా ఉంది. ఇప్పుడు కాంగ్రెస్లో మెజార్టీ సాధించడంతో యుద్ధానికి సంబంధించిన నిధుల కేటాయింపులు, సైనిక చర్యలపై పర్యవేక్షణ, అధ్యక్షుడి నిర్ణయాలపై విచారణ వంటి అంశాల్లో డెమోక్రాట్లు మరింత చురుకుగా వ్యవహరించవచ్చు.

ట్రంప్ పాలనకు రెండేళ్ల పరీక్ష

కాంగ్రెస్లో మెజారిటీ కోల్పోవడంతో కంతో ట్రంప్ ప్రభుత్వం ఇకపై కీలక బిల్లులను ఆమోదించుకోవడానికి డెమోక్రాట్ల మద్దతు లేదా రాజీ అవసరమయ్యే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ విధానాలపై విచారణలు, అధికా రుల నియామకాలపై అభ్యంతరాలు, బడ్జెట్ ఆమోదం వంటి అంశాల్లో ప్రతిపక్షా నికి బలం పెరిగింది. కొత్తగా ఎన్నికైన సభ్యులు 2027 జనవరిలో వాధ్యతలు చేపట్టిన తర్వాత ఈ మార్పులు పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తాయి.

నల్లజాతి ప్రతినిధుల చారిత్రక విజయాలు

అమెరికా మధ్యంతర ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ ఘన విజయం సాధించడంతో పాటు పలు చారిత్రక విజయా లు నమోదయ్యాయి. గవర్నర్, సెనేట్ ఎన్నికల్లో మైనా రిటీ వర్గాలకు చెందిన పలువురు అభ్యర్థులు విజయం సాధించి సరికొత్త రికార్డులు సృష్టించారు. అమెరికా రాజకీయాల్లో చిరకాలంగా కొనసాగుతున్న అడ్డంకులను అధిగమిస్తూ తొలి నల్లజాతి మహిళా గవర్నర్, తొలి బహిరంగ స్వలింగ సంపర్క సెనేటర్, తొలి ముస్లిం అమెరికన్ సెనేటర్ వంటి ఘనతలు నమోదయ్యాయి. డెమోక్రటిక్ అభ్యర్థి కీషా లాన్స్ బాటమ్స్ జార్జియా గవర్నర్ గా విజయం సాధించి చరిత్ర సృష్టించారు. అమెరికాలో ఒక రాష్ట్రానికి తొలి నల్లజాతి మహిళా గవర్నర్ గా, జార్జియాకు తొలి మహిళా గవర్నర్గా ఆమె గుర్తింపు పొందారు. అదేవిధంగా బైరన్, డొనాల్డ్స్ ఫ్లోరిడాలో, డేవిడ్ క్రాలీ విస్కాన్సిన్లో విజయం సాధించడంతో అమెరికాలో నల్లజాతి గవర్నర్ల సంఖ్య మూడుకు చేరింది. ట్రంప్ అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత వైవిధ్యం, సమానత్వం, సమ్మిళితత్వం (డీఈఐ) కార్యక్రమాలపై తీసుకున్న చర్యలకు తాజు ఎన్నికల ఫలితాలు ప్రజల నుంచి వచ్చిన వ్యతిరేక సంకేతమని డెమోక్రటిక్ కాంగ్రెస్ సభ్యుడు రో అన్నా ఎక్స్ వేదికగా వ్యాఖ్యానించారు.

డెమోక్రటిక్ పార్టీ ఘనవిజయాల నేపథ్యంలో టెస్లా నీఈఓ ఎలాన్ మస్క్ స్పందించారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్కు మద్దతుదారుడిగా, ఎన్నికల్లో అత్య ధిక వ్యక్తిగత విరాళాలు అందించిన వ్యక్తిగా గుర్తింపు పొందిన మస్క్.. తన ఎక్స్ ఖాతాలో వ్యంగ్య వ్యాఖ్య లు చేశారు. ఈసారి తన ఎన్నికలను ప్రభావి తం చేసే అంతరిక్ష లేజర్లు పనిచేయలేదని పేర్కొన్నారు. మరో పోస్టులో అంతరిక్షంలో డేటా సెంటర్ల ఏర్పాటు ఆకర్షణీయంగా కనిపిస్తోందని వ్యాఖ్యానించారు.

అగ్నివీరులకు ఆర్మీలో అవకాశం

న్యూఢిల్లీ: తొలి విడత అగ్నివీర్ ల నాలుగేళ్ల సర్వీసు కాలాన్ని కేంద్రం మరో రెండేళ్లు పొడిగించింది. అలాగే, దేశంలో న్యాయవ్యవస్థను బలోపేతం చేయడం, పునరు త్పాదక విద్యుత్ వినియోగాన్ని పెంచడం, కీలక ఖనిజాల ప్రాసెసిం గన్ను ప్రోత్సహించడం, ప్రభుత్వ గణాంకాల సేకర ణ వ్యవ స్థను ఆధునికీకరించడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో 850 ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు సహా పలు ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. ఈ వివరాలను కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. మహిళలు, వాలికలపై లైంగిక దాడులు, అత్యాచారాలకు సంబంధించిన కేసులను వేగంగా పరిష్కరించేందుకు దేశ వ్యాప్తంగా 850 ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించింది. సాధారణ న్యాయస్థానాల్లో కేసుల పెండింగ్ భారాన్ని తగ్గించడంతో పాటు బాధితులకు సకాలంలో న్యాయం అందించడం ఈ నిర్ణయం ప్రధాన ఉద్దేశం.

విద్యుత్ నిల్వ సామర్థ్యానికి కీలక ఖనిజాల ప్రాసెసింగ్కుప్రోత్సాహం

దేశీయ తయారీ రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు కీలక ఖనిజాల విషయంలో దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు ప్రత్యేక ప్రాసెసింగ్ పథకానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గనుల నుంచి వెలికత్ సిన అనిజాలతో పాటు పాత పరికరాలు, వ్యర్థ పదార్థాల రీసైక్లింగ్ ద్వారా లభించే ఖనిజాలను కూడా ఈ పదళం పరిధిలోకి తీసుకురానున్నారు. గుర్తించిన మొత్తం 24 కీలక ఖనిజాల ప్రాసెసింగ్కు ఈ పథకం వర్తించనుంది. ముడి ఖనిజాలను పరిశ్రమల్లో నేరుగా ఉపయోగించుకునే స్థాయికి శుద్ధి చేయడం, వాటి విలువను పెంచడం ప్రధాన లక్ష్యాలు. ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, బ్యాటరీలు, రక్షణ పరికరాలు, భారీ యంత్రాల తయారీ వంటి కీలక రంగాలకు ఈ ఖనిజాలు అవసరం. దేశయంగా ప్రాసెసింగ్ సామర్థం పెరగడం వల్ల తయారీ రంగ నికి ముడిసరుకుల లభ్యత మెరుగు పడటంతో పాటు పారిశ్రామిక స్వావలంబనకు దోహదపడుతుంది.

గణాంకాల సేకరణ వ్యవస్థ ఆధునికీకరణకు రూ.4,371 కోట్లు

దేశంలో ప్రభుత్వ గణాంకాల సేకరణ, పరిశీలన, ధ్రువీకరణ ప్రక్రియలను ఆధునికీకరించేందుకు రూ.4,371 కోట్లతో మరో పథకానికి కేంద్రం ఆమోదం తెలిపింది. ప్రభుత్వ విధాన నిర్ణయాలకు మరింత విశ్వసనీయమైన గణాంకాల ను అందుబాటులోకి తీసుకుం వడం దీని ఉద్దేశం. ఇందులో భాగంగా సర్వేల నిర్వహణ పద్ధతులను మెరుగు పరచడం, సమాచార సేకరణలో ఎదురయ్యే లోపాలను తగ్గించడం, సేకరించిన వివరాల పరిశీలన, ధ్రువీకరణ వ్యవస్థలను బలోపేతం చేయనున్నారు. గణాంకాల సేకరణకు సంబంధించిన కోర్చులను విశ్వవిద్యాలయాల్లో ప్రవేశపెట్టడంతో పాటు ఈ రంగంలో నైపుణ్యాభివృద్ధి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. అలాగే గణాంక లను క్రమంతప్పకుండా సేకరించడం, నిర్ణీత వ్యవధుల్లో వాటిని సమీక్షించడం ద్వారా ప్రభుత్వా నికి అవసరమైన తాజా సమాచారం అందించనున్నారు.

సీఆర్పీఎఫ్ ఏడాదిగా సున్నా ప్రాణనష్టాలు

ఆపరేషనల్ విధుల్లో ఒక్కర్ని కూడా కోల్పోని దళం
ఎక్స్లో ప్రధాని మోడీ ప్రశంసలు


దేశ అంతర్గత భద్రతలో కీలక పాత్ర పోషిస్తున్న సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) అరుదైన ఘనత సాధించింది. ఆపరేషనల్ విధుల్లో వరుసగా 12 నెలల పాటు ఒక్క సిబ్బందిని కూడా కోల్పోకుండా బాధ్యతలు నిర్వహిం చింది. గత 17 ఏళ్లలో ఈ ఘనత సాధించడం అదే తొలినే రి. ఈ విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మంగళవారం సీఆర్పీఎఫ్ను అభినందించారు. సున్నా ఆనగానే ఎన్నో విష యాలు గుర్తుకొస్తాయని పేర్కొన్న ప్రధాని మోడీ, సీఆర్పీఎఫ్ సాధించిన విజయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. వరుసగా 12 నెలల పాటు ఆపరేషనల్ ఏడుల్లో ఒక్క ప్రాణనష్టం కూడా నమోదు కాకపోవడం గొప్ప విజయ మని ఎక్సే వేదికగా ప్రశంసించారు. ఈ సందర్భంగా ముగ్గురు సీఆర్పీఎఫ్ జవాన్ల చిత్రంతో కూడిన ప్రత్యేక గ్రాపిక్ ను కూడా పంచుకున్నారు సీఆర్పీఎఫ్ డైరెక్టర్ జనరల్ జీపీ సింగ్ కూడా ఈ మైలు రాయిని ప్రకటించారు. చివరిసారిగా 2025 అక్టోబర్ 30నఒక సుబ్బంది మరణం నమోదైందని, అప్పల్ నుంచి ఏడాది. పాటు ఆపరేషనల్ విధుల్లో ఎలాంటి ప్రాణనపం బురగలేదని వెల్లడించారు. 1979 జనవరిలో ముగిసిన కాలం తర్వాత ఇలాంటి ఘనత సాధించడం అదే మొద టిసారని తెలిపారు.. దాదాపు 3,25 లక్షల మంది సిబ్బందితో సేఆరీ ఎఫ్ దేశంలోనే అతిపెద్ద కేంద్ర సాయుధ పోలీసు దళంగా కొనసా గుతోంది. సర్సల్స్ వ్యతిరేక కార్యకలాపాలు, జమ్ము కాశ్మీర్, ఉగ్రవాద నిరోధక చర్యలు, శశాస్య రాష్ట్రాల్లో తిరుగుబాయి వ్యతిరేక ఆపరేషన్లలో కీలక బాధ్యతలు నిర్వహిస్తోంది.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

ఎల్‌నినో సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనే బాధ్యత అందరిది

శాసన మండలి చైర్మన్ గుత్తా సు ఖేందర్ రెడ్డి కీలక అప్పీల్





ప్రజా దీవెన, నకిరేకల్: ఎల్ నినో వంటి సంక్లిష్ట పరిస్థితులలో ప్రజ లకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని రాష్ట్ర శాసనమండలి చై ర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అ న్నారు. బుధవారం నల్గొండజిల్లా నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో ఎల్ నినోపై శ్రీనివాస గార్డెన్ లో నిర్వహించిన నకిరేకల్ నియో జ కవర్గస్థాయి అవగాహన సదస్సు కు ఆయన ముఖ్య అతిథిగా హా జరయ్యారు.ఎల్ నినో వల్ల తాగు నీరు,వ్యవసాయం, విద్యుత్తు, ప శుసంపద, భూగర్భ జలాలు, ఆ హారం,కూలీలకు ఉపాధి వంటి విషయంలో ప్రజలకు ఇబ్బందు లు కలగకుండా సంబంధిత శా ఖ ల అధికారులు చర్యలు తీసుకో వాలని ,అధికారులంరూ వారి శా ఖలపై పూర్తిపట్టు కలిగి ఉండి ప్ర జలకు మేలు చేసేలా చూడాల న్నారు. డిమాండ్ ఉన్న పంటలు పండించడం ద్వారా రైతులకు ఆ దాయం వచ్చే పంటలు వేసు కు నేలా చూడాలని, విద్యుత్తు, నీటి ని పొదుపుగా వాడుకునేలా అవ గాహన కల్పించాలని కోరారు. మరసు తుఫాను నేపథ్యంలో ప్ర స్తుతం కళ్ళాలలో ఉన్న ధాన్యం తడిచిపోకుండా వెంటనే కొను గో లు చేయాలని జిల్లా కలెక్టర్,ను ఆదేశించారు. వచ్చే సీజన్లలో రై తులు సన్నధాన్యాన్ని పండించే లా చైతన్యం చేయాలని, అలాగే రైస్ మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేసి సన్న ధాన్యం సరఫరా చేసే విధంగా ప్రోత్సహించాలని, రైస్ మిల్లర్ల సమస్యను తాను కూడా రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువె ళ్తానని చెప్పారు. వివిజి రామ్ జి కింద గ్రామాలలో రహదారులు, మట్టి రోడ్ల పనులు, రహదారుల కు ఇరువైపులా కంపచెట్లను తొ లగించే కార్యక్ర మాలను చేప ట్టా లని, తాగునీటి విషయంలో గ్రా మాలలో అధికారులు, ప్రజాప్రతి నిధులు బాధ్యత తీసుకునేలా చ ర్యలు తీసుకోవాలని, ఆయిల్ పామ్ పై అవగాహన కల్పించా ల ని, పసుగ్రాస కొరత లేకుండా కా ర్యచరణ ప్రణాళిక రూపొందించా లని, ప్రస్తుతం ఉన్న పశు గ్రాసాన్ని జాగ్రత్తగా వాడడంతో పాటు, భ విష్యత్తులో ఇబ్బందులు రాకుం డా చూడాలని, గ్రామపంచాయ తీ కార్యదర్శులు గ్రామాలలోనే ఉండి నీటి వృధాను అరిక ట్టడమే కాకుండా, నీరు పొదుపుగా వాడుకునేలా ప్రజల కు అవగా హన కల్పించాలని కోరారు. భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మా ట్లాడుతూ ఎల్ నినోపై రాష్ట్ర ము ఖ్యమంత్రి ప్రజా ప్రతిని ధులందరి తో సమీక్షించడం జరిగిందని, ఎ ల్ నినో వల్ల బోర్లు ఎండిపోయే ప రిస్థితులు వచ్చాయని, డిసెంబ ర్, జనవరి నుండి సమస్య ఇంకా ఎక్కువ అయ్యే అవకాశం ఉంద ని, రైతులు యాసంగిలో వరి వే సుకోవద్దని, వివిజి రాంజీ కింద రై తులు, రైతుకూలీలకు ఉపయోగ పడే పనులు చేపట్టాలని, భూగ ర్భ జలాలను కాపాడుకోవాలని, ఎల్ నినోను ప్రజలు సీరియస్ గా తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనస భ్యులు వేముల వీరేశం మాట్లా డుతూ ఎల్ నినో ప్రభావ పరిస్థి తులను ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నదని, ముఖ్యంగా తాగునీరు, పశుగ్రాసం, విద్యు త్తు, తదితర సమస్య రాకుండా చర్యలు తీసుకుంటున్నదని, ప్రజాప్రతినిధులు, అధికారు లు సమన్వయంతో పనిచేస్తే తాగు నీరు, విద్యుత్తు, ఇతర సమస్య లన్నిటికి పరిష్కారం దొరుకుతుం దని, ఎక్కడ నీటిని, విద్యుత్తు ను, భూగర్భ జలాలను వృధా చే యవద్దని కోరారు. గత ప్రభు త్వం సకాలంలో ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే ఇప్పుడు ఇలాంటి క రువు పరిస్థితులు వచ్చేవి కాదని అన్నారు. పిల్లాయిపల్లి, ధర్మారె డ్డి కాలువ ల మేజర్ పనులు పూ ర్తి చేసుకోవడం జరుగుతున్నద ని , వీటి ద్వారా చెరువులు నిం పుకుంటామన్నారు .1951 నుం డి 2026 వరకు దేశంలో 16 సా ర్లు కరువు పరిస్థితులు వస్తే, పదిసార్లు తెలంగాణ ప్రభావిత మైందని, ప్రస్తుత పరిస్థితులు ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభు త్వం సిద్ధంగా ఉందని, పశుగ్రా సం అందించేం దుకు, భూగర్భ జ లాలు తగ్గితే అవసరమైతే అద్దెబోర్లతో ప్రజలకు నీరు ఇచ్చే లా, అలాగే కూలీలకు, వ్యవసా య కూలీలకు, వివిజి రాంజీ కిం ద పనులు కల్పించేలా ప్రత్యేకిం చి గ్రామీణ మట్టి రోడ్లు ,పొలాల కు వెళ్లే రహదారులను వేసుకు నేలా ప్రజలకు భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం చేస్తున్న ద ని ,అధికారులు ప్రజలకు అందు బాటులో ఉండి ఎల్ నినో పై అవ గాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ మా ట్లాడుతూ ఎల్ నినో కారణంగా ఏర్పడ్డ పరిస్థితులను ప్రజలకు తె లియజేస్తూనే నీటిని పొదుపుగా వినియోగించుకునేలా చూడా ల ని, ముందుగా గ్రామాలలో నీటి వనరుల విశ్లేషణ చేయాలని, నీ రు వృధా కాకుండా చూడాలని, కురిసిన ప్రతి వర్షం బొట్టు భూమి లోకి ఇంకెలా విబిజి రాంజీ కింద ఇంకుడు గుంతలు, ఊట కుంట లు, వాన నీటి సంరక్షణ కట్టడా లు చేపట్టాలని, రైతులు వరికి బ దులు ప్రత్యామ్నాయ పంటలు వేయాలని,పశు గ్రాసం పెంపున కు కార్యాచరణ ప్రణాళిక రూపొం దించాలని, అందరూ కలిసికట్టుగా ఎల్‌నినోను ఎదుర్కొందామ ని పిలుపుని చ్చారు. ఎల్‌నినో పై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో టోల్ ఫ్రీ నంబర్ 180042514 42 తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగింది జిల్లా కలె క్టర్ వెల్ల డించారు స్థానిక సంస్థల ఇంచార్జ్ అదన పు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆ ర్డిఓ శేఖర్ రెడ్డి, వ్యవసా య, అ నుబంధ శాఖల అధికారులు, భూగర్భ జల, విద్యుత్,ఆర్ డ బ్ల్యూఎస్, తదితర శాఖల అధి కారులు ఎల్ నినో పరిస్థితిలలో వారి శాఖల ద్వారా చేపట్టే కార్య క్రమాలపై అవగాహన కల్పించా రు.మున్సిపల్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, ఇతర జిల్లా డివిజన్, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతి నిధులు ఈ సమావేశా నికి హాజరయ్యారు.ఈ సంద ర్భంగా జలసిరి బతుకమ్మపై రూపొందించిన వీడియో సిడిని ము ఖ్య అతిథులు ఆవిష్కరించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో ఎల్‌నినోపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకా రులు తమ పాటల ద్వా రా అవగాహన సదస్సుకు హాజరైన వారికి అవగాహన కల్పించారు.





శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

యువతకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన జిల్లా కలక్టర్ , జిల్లా ఎస్పి



ప్రజా దీవెన,కోదాడ: ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు జిల్లా యంత్రాంగం, జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత ముందస్తు శిక్షణను సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలు సాధించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ కె. నరసింహ అన్నారు జిల్లా వ్యాప్తంగా పోలీసు ఉద్యోగాల ఆశావహ యువతకు ఉచిత శిక్షణ అందించడంలో భాగంగా కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలకు చెందిన 200 మంది అభ్యర్థులకు కోదాడ పట్టణంలోని కేఆర్ఆర్ కళాశాల ప్రాంగణంలో శిక్షణ నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు బుధవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ అధికారుల సమక్షంలో 11 పుస్తకాలతో కూడిన స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ జీవితంలో లక్ష్యం స్పష్టంగా ఉండాలని, గమ్యాన్ని చేరుకునేందుకు మంచి ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా అధిగమించాలని, పరీక్షల విషయంలో ఒత్తిడికి గురికావద్దని అన్నారు. చదవాల్సిన సబ్జెక్ట్ ఎంత ఉంది, పరీక్షకు అందుబాటులో ఉన్న సమయం ఎంత ఉందో ముందుగానే అంచనా వేసుకుని సమయాన్ని వృథా చేయకుండా చదువుకోవాలన్నారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఎస్పీ నరసింహ ఐపీఎస్ రూపొందించిన ప్రణాళికతో, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలు, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, సూర్యాపేట, తుంగతుర్తి ఎమ్మెల్యేల సహకారంతో జిల్లా వ్యాప్తంగా 400 మంది పోలీసు ఉద్యోగాల ఆశావహ యువతకు ఉచిత శిక్షణ అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అలాగేజిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ యువత విలాసాలకు దూరంగా ఉంటూ కష్టపడి చదువుకోవాలని, నిత్యం సాధన చేస్తే అసాధ్యం అనేది ఉండదని అన్నారు. సమయాన్ని వృథా చేయకుండా శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణతో ఎక్కువ మంది యువత పోలీసు ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శిక్షణ అందించేందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తున్నారని అన్నారు. అభ్యర్థులకు ప్రయాణ ఇబ్బందులు లేకుండా కోదాడ, హుజూర్‌నగర్ ప్రాంతాలకు చెందిన 200 మంది అభ్యర్థులకు కోదాడలోనే శిక్షణ ఏర్పాటు చేశామని, జిల్లా వ్యాప్తంగా మొత్తం 400 మంది అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందిస్తున్నామని వివరించారు. ఈ శిక్షణకు అభ్యర్థుల ఎంపికలో భాగంగా 1,400 మందికి పరీక్ష నిర్వహించి, ప్రతిభ ఆధారంగా 400 మందిని ఎంపిక చేశామని తెలిపారు. నైపుణ్యం కలిగిన అధ్యాపకులు, అనుభవజ్ఞులైన పోలీసు సిబ్బందితో నాణ్యమైన శిక్షణ అందిస్తున్నామని, అభ్యర్థులు పట్టుదలతో చదివి ఉద్యోగాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు అనంతరం ఉచిత శిక్షణ అభ్యర్థులకు సైబర్ సెక్యూరిటీపై అవగాహన.. పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ సంతోష్ కిరణ్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఇన్స్పెక్టర్లు రామారావు, శివకుమార్, చరమందరాజు, రామకృష్ణారెడ్డి, ఆర్ఎస్ఐలు సాయిరాం, సురేష్, అన్వర్, అధ్యాపకులు, శిక్షణ అందిస్తున్న పోలీసు సిబ్బంది, అభ్యర్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



శాలిగౌరారం : శాలిగౌరారం గ్రామ పంచాయితీ 4 వ వార్డు మెంబర్ నిమ్మల సుశీల అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి, కుటుంబానికి తీరని లోటని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం శాలిగౌరారం లో సుశీల దశదిన కర్మ కార్యక్రమం లో ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొని సుశీల చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు నూక కిరణ్ కుమార్ యాదవ్, శాలిగౌరారం సర్పంచ్ శేఖర్ బాబు,సింగల్ విండో వైస్ చైర్మన్ చామల మహేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింత ధనుంజయ్య,ఉప సర్పంచ్ పాపరాములు,కాంగ్రెస్ నాయకులు చిత్తలూరి జీడికల్లు, వడ్లకొండ పరమేష్,నిమ్మల వీరస్వామి,పెరుమాండ్ల నరేష్,వడ్లకొండ బిక్షం గౌడ్, నిమ్మల శంకర్,బట్ట శ్రీను,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కెఆర్ఆర్ అటానమస్ డిగ్రీ కళాశాలకు ఎన్‌సిసి యూనిట్ మంజూరు

ప్రజా దీవెన,కోదాడ: పట్టణంలోని కె ఆర్ ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలకు 2026-27 విద్యా సంవత్సరంకు ఎన్ సి సి యూనిట్ మంజూరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హదసారాణి మేడం బుధవారం ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. నలగొండ 3f() బెటాలియన్ కింద ఈ ఎన్ సి సి యూని ట్ పనిచేస్తుందని తెలిపారు. ఎన్ సి సి కి మొత్తంగా104 మంది విద్యార్థులకు అవకాశం ఉంటుం దని అందులో ఈ విద్యా సంవత్సరం 34 మంది మొదటి సంవత్సరం విద్యార్థ లకు అడ్మిషన్ ఉంటుందన్నారు. విద్యార్థినులకు 33% రిజర్వేషన్ ఉంటుం దని తెలిపారు. ఎన్ సి సి చేరే విద్యార్థ లకు ఈనెల 7 శనివారం రోజున ఎంపిక ప్రక్రియ లో భాగంగా 1.2 కిలోమీటర్ల పరుగు పందెం, ఇతర శారీరక ధారుడ్య పరీక్షలు నల్గొండ బెటాలియన్ కమాండెట్, చీ జ జ కేర్ టేకర్ ఆఫీసర్ టి. రాజు నిర్వహిస్తారని తెలి పారు. అబ్బాయిలకు 5 అడుగుల 6 ఇంచు లు, అమ్మాయిలకు 5 అడుగుల 3 ఇంచుల ఎత్తు ఉండాలని తెలిపారు. ఇతర వివరాలకు కళాశా లలో చీ జ జ కేర్ టేకర్ ఆఫీసర్ టి రాజును సంప్రదిం చాలని తెలిపారు.

విదేశీయుల వసతికి ఆన్ లైన్ నమోదు తప్పనిసరి

నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర అప్పీల్

ఇమ్మిగ్రేషన్ నిబంధనలు ఉల్లం ఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు



ప్రజా దీవెన, నల్లగొండ: భారత దే శానికి వచ్చే విదేశీ పౌరులకు వ సతి కల్పించే హోటళ్లు, గెస్ట్‌హౌస్ లు, పీజీ వసతులు, హాస్టళ్లు, ఆ సుపత్రులు, విద్యాసంస్థలు, హో మ్‌స్టేలు, ప్రైవేట్ ఇళ్ల యజమానులు తదితరులు ఇమ్మిగ్రేషన్ ని బంధనలను తప్పనిసరిగా పా టించాలని జిల్లా ఎస్పీ శరత్ చం ద్ర పవార్ సూచించారు. భారత ప్రభుత్వ హోం వ్యవహారాల మం త్రిత్వ శాఖ పరిధిలోని బ్యూరో ఆ ఫ్ ఇమ్మిగ్రేషన్, హైదరాబాద్ ఫారి నర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ (FRRO) జారీ చేసిన పబ్లిక్ అ డ్వైజరీ ప్రకారం విదేశీ పౌరుల రా కపోకలకు సంబంధించిన వివరా లను నిర్ణీత సమయంలో ఆన్‌లై న్‌లో నమోదు చేయడం వసతి కల్పించే వారి చట్టబద్ధమైన బా ధ్యత అని తెలిపారు.

ఫార్మ్-III నమోదు తప్పనిసరి

ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ యా క్ట్, 2025లోని సెక్షన్ 8 ప్రకారం వి దేశీ పౌరులకు వసతి కల్పించే వ్యక్తులు, సంస్థలు వారి రాక, ని ష్క్రమణ వివరాలను ఫార్మ్-III (గతంలో ఫార్మ్-జ) ద్వారా ఆ న్ లై న్‌లో సంబంధిత అధికారులకు తెలియజేయాలి. ఈ నిబంధన లు OCI కార్డు కలిగిన విదేశీ పౌ రులు, నేపాల్, భూటాన్ పౌరుల తో సహా వర్తించే విదేశీ పౌరుల వి షయంలో పాటించాల్సి ఉంటుం దని సూచించారు. విదేశీ అతిథి వచ్చిన 24 గంటల్లోగా సంబంధి త వివరాలను నమోదు చేయా లని, నమోదు చేసిన రికార్డులను ఒక సంవత్సరం పాటు భద్రపర చాలని తెలిపారు.

హోటళ్లు, లాడ్జీలు, గెస్ట్‌హౌస్‌లు, Airbnb వసతులు, పీజీలు, హా స్టళ్లు మాత్రమే కాకుండా విదేశీ అతిథులకు వసతి కల్పించే ప్రై వేట్ ఇళ్ల యజమానులు, హోమ్ స్టే నిర్వాహకులు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, ఇతర వసతి ప్ర దాతలు కూడా తమకు వర్తించే నిబంధనలను తెలుసుకుని అ మలు చేయాలని ఎస్పీ సూచించారు.

ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవా లి

విదేశీ పౌరులకు వసతి కల్పించే వారు అధికారిక వెబ్‌సైట్ http s://indianfrro.gov.in ద్వారా నమోదు ప్రక్రియను పూర్తి చే యాలి. ముందుగా పోర్టల్‌లో రి జిస్ట్రేషన్ చేసుకుని, అవసరమై న వివరాలు సమర్పించి, సంబం ధిత కార్యాలయం నుంచి లాగిన్ వివరాలు పొందిన అనంతరం వి దేశీ అతిథుల వివరాలను నిర్ణీత గడువులోగా నమోదు చేయాలి. వసతి ప్రదాతలు తమకు వర్తించే మాడ్యూల్, అవసరమైన పత్రా లు, సమర్పణ విధానం గురించి అధికారిక పోర్టల్‌లోని సూచనల ను అనుసరించాలని తెలిపారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

విదేశీ పౌరుల వివరాలను నిర్ణీత సమయంలో నమోదు చేయక పోవడం, చెల్లుబాటు అయ్యే పా స్‌పోర్ట్ లేదా వీసా లేకుండా వి దే శీయులకు వసతి కల్పించడం, న కిలీ ప్రయాణ పత్రాలను ఉపయో గించడం, వీసా గడువు ముగిసి న తర్వాత కూడా అక్రమంగా దే శంలో ఉండటం వంటి ఉల్లంఘన లకు సంబంధిత చట్ట నిబంధనల ప్రకారం జరిమానాలు, క్రిమినల్ ప్రాసిక్యూ షన్ లేదా ఇతర చట్ట పరమైన చర్యలు ఎదురయ్యే అ వకాశం ఉందని ఎస్పీ హెచ్చరిం చారు. ఆసుపత్రులు, విద్యాసం స్థలు కూడా తమకు వర్తించే ప్ర త్యేక రిపోర్టింగ్ నిబంధనలను పాటించాలని సూచించారు.

విదేశీ పౌరులు కూడా నిబం ధనలు పాటించాలి

భారతదేశంలో నివసిస్తున్న విదేశీ పౌరులు చెల్లుబాటు అయ్యే పా స్‌పోర్ట్, వీసా కలిగి ఉండాలని, వీ సా నిబంధనలకు అనుగుణంగా తమ నివాసాన్ని కొనసాగించాలని సూచించారు. నివాస చిరునా మా మారినప్పుడు వర్తించే విధంగా సంబంధిత అధికారులకు తె లియజేయాలని, పాస్‌పోర్ట్ లేదా వీసా పోగొట్టుకున్న సందర్భంలో వెంటనే స్థానిక పోలీసులకు, FR RO అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. విద్యా ర్థులు తమ వీసా నిబంధనలను పాటించడంతో పాటు విద్యాసం స్థ లేదా కోర్సు మార్పులకు సం బంధించిన వివరాలను అవసర మైన విధంగా అప్‌డేట్ చేయాలి. తప్పుడు పత్రాలను సమర్పించ డం, వీసా గడువు దాటిన తర్వా త దేశంలో కొనసాగడం, అనుమ తి లేని కార్యకలాపాలకు పాల్పడ టం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. విదేశీ పౌరులకు వసతి కల్పించే యజమానులు, నిర్వాహకులు ఈ నిబంధనలపై అవగాహన పెం చుకుని సకాలంలో ఆన్‌లైన్ న మోదు ప్రక్రియను పూర్తి చేయా లని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవా ర్ కోరారు. చట్ట నిబంధనలను పాటించడం ద్వారా అనవసరమై న చట్టపరమైన ఇబ్బందులను నివారించుకోవచ్చని తెలిపారు.

ఫ్లోరైడ్ భూతానికి మిషన్ భగీరథ చెక్

రామదాస్ తండాలో పదేళ్లుగా ఫ్లోరోసిస్ కేసు నిల్

రామదాస్ తండాలో పదేళ్లుగా ఒక్క ఫ్లోరోసిస్ కేసు కూడా నమోదు కాలేదు

ఇంటింటికీ రక్షిత తాగునీరు అందించడం అభినందనీయం

జాతీయ మానవ హక్కుల కమి షన్ స్పెషల్ మానిటర్ డాక్టర్ అనిమేశ్ భట్టాచార్య





ప్రజా దీవెన, నాంపల్లి : ఒకప్పు డు ఫ్లోరైడ్ నీటితో అనారోగ్య స మస్యలు ఎదుర్కొన్న ఆ తండా లో ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారింది. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ రక్షిత తాగునీ రు అందుబాటులోకి రావడంతో ఫ్లోరోసిస్ సమస్యకు అడ్డుకట్ట ప డింది. నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం రామదాస్ తండాలో గ త పదేళ్లుగా ఒక్క ఫ్లోరోసిస్ కేసు కూడా నమోదు కాకపోవడం ఈ మార్పునకు నిదర్శనంగా నిలు స్తోంది.మిషన్ భగీరథ పథకం ద్వారా మారుమూల గ్రామాలు, తండాలకు సైతం స్వచ్ఛమైన తా గునీరు అందించడం అభినందనీ యమని జాతీయ మానవ హ క్కుల కమిషన్ స్పెషల్ మానిటర్ డాక్టర్ అనిమేశ్ భట్టాచార్య ప్రశం సించారు. ప్రజల ఆరోగ్య పరిరక్ష ణలో ఈ పథకం కీలక పాత్ర పోషి స్తోందని పేర్కొన్నారు.బుధవారం రామదాస్ తండాను సందర్శించి న డాక్టర్ అనిమేశ్ భట్టాచార్య గ్రా మంలో పర్యటిస్తూ మిషన్ భగీ రథ నీటి సరఫరాపై ప్రజల అభి ప్రాయాలను స్వయంగా తెలుసు కున్నారు. మెగావత్ అంతిరాం ఇంటికి వెళ్లి నల్లా ద్వారా నీరు ఎ న్ని రోజులకు ఒకసారి వస్తోంది? సరఫరాలో అంతరాయం ఏర్ప డితే ఎలాంటి ప్రత్యామ్నాయ ఏ ర్పాట్లు చేసుకుంటున్నారు? అని అడిగి తెలుసుకున్నారు. రోజుకు రెండుసార్లు నీరు సరఫ రా అవుతోందని, అవసరాల కో సం నీటిని నిల్వ చేసుకుంటున్నా మని కుటుంబ సభ్యులు వివరిం చారు. నల్లాలకు ఎలాంటి లీకే జీ లు లేకుండా జాగ్రత్తలు తీసుకో వాలని ఆయన సూచించారు. గ తంలో బోరు నీటిపైనే ఆధారపడే వారమని, ఫ్లోరైడ్ నీటి కారణం గా అనేక ఆరోగ్య సమస్యలు ఎ దుర్కొన్నామని గ్రామస్థులు తె లి పారు. మిషన్ భగీరథ నీరు అం దుబాటులోకి వచ్చిన తర్వాత ఫ్లోరోసిస్ సమస్య గణనీయంగా తగ్గిందని సర్పంచ్ మెగావత్ చి ట్టి శ్రీనివాస్ వివరించారు.

పదేళ్లుగా కొత్త కేసులు లేవు

గ్రామంలో ప్రస్తుతం ఫ్లోరోసిస్ కే సులు ఉన్నాయా? అని ఆశా కా ర్యకర్తను అడిగి తెలుసుకోగా, ప్ర స్తుతం ఒక్క కేసు కూడా లేదని ఆమె వెల్లడించారు. గత పదేళ్లు గా గ్రామంలో ఫ్లోరోసిస్ కేసులు నమోదు కాలేదని మండల అధి కారులు తెలిపారు. సాధారణ సీ జనల్ వ్యాధులు మినహా ఇతర ఆరోగ్య సమస్యలు పెద్దగా లేవని వివరించారు.గ్రామంలో మొత్తం 250 కుటుంబాలు నివసిస్తున్నా యని, ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి సౌకర్యం కల్పించినట్లు గ్రామ కా ర్యదర్శి తెలిపారు.

పాఠశాల విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించిన స్పెష ల్ మానిటర్ విద్యార్థులకు అం దిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలలో విని యోగిస్తున్న తాగునీటి నమూనా లను సేకరించి పరీక్షలు నిర్వహిం చాలని సంబంధిత అధికారుల ను ఆదేశించారు.ప్రజలకు నిరం తరాయంగా స్వచ్ఛమైన తాగు నీరు అందించడమే ఫ్లోరోసిస్ వం టి వ్యాధుల నివారణకు ముఖ్య మైన మార్గమని ఆయన పేర్కొ న్నారు. మిషన్ భగీరథ పథకాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ నీటి సరఫరాలో ఎలాంటి అంతరా యాలు లేకుండా చూడాలని అధి కారులకు సూచించారు. ఈ పర్యటనలో మిషన్ భగీరథ ఎస్ఈ నాగేశ్వరరావు, చండూ రు ఆర్డీవో శ్రీదేవి, గ్రిడ్ ఈఈ లక్ష్మీ నారాయణ, డీఈ అజయ్ కు మార్, తహసీల్దార్ ఆంజనేయు లు, ఎంపీడీవో రామకృష్ణ శర్మ, స ర్పంచ్ మెగావత్ చిట్టి శ్రీనివాస్, ప్రయోగశాల ఇన్‌చార్జి పి. వీరారె డ్డి, ఇతర అధికారులు, గ్రామస్థ లు పాల్గొన్నారు.

జిల్లాలో రెండవరోజు కొనసాగిన పర్యటన

నాంపల్లి: తన రెండు రోజుల జి ల్లా పర్యటనలో భాగంగా జాతీ య మానవ హక్కుల కమిషన్ స్పెషల్ మానిటర్ డాక్టర్ అనివేశ్ భట్టాచార్య బుధవారం నల్గొండ జిల్లా ,మర్రిగూడ మండలం, రా మ్‌రెడ్డిపల్లి గ్రామంలో పర్యటించి అంగన్‌వాడీ కేంద్రం, గ్రామపంచా యతీ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక పాఠశా లలను సందర్శించారు.ఈ సం దర్భంగా ఆయా ప్రభుత్వ సంస్థ లలో ప్రజలకు అందుతున్న సేవ లు, తాగునీటి సరఫరా, ఆరోగ్య పరిస్థితులపై వివరాలనుఆయన అ డిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శిం చి చిన్నారులకు అందిస్తున్న తా గునీటి సౌకర్యంపై ఆరా తీశారు. మంచినీరు అందుబాటులో లేని సమయంలో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించగా, రెండు రోజులకు ఒకసారి నీటిని నిల్వ చేసుకుని వినియోగిస్తున్న ట్లు సిబ్బంది వివరించారు. గ్రా మంలో గతంలో సీజ్ చేసిన బో రుబావులను పరిశీలించారు. గ్రా మంలో ఇంకా ఎన్ని బోరుబావు లు ఉన్నాయో గుర్తించి వివరాలు సేకరించాలని సంబంధిత అధికా రులను ఆదేశించారు. గ్రామ పం చాయతీ కార్యాలయంలో నీటి సరఫరాకు సంబంధించిన రికార్డు లు, వాటర్ లెవెల్ బుక్స్, రిజిస్టర్ల ను పరిశీలించారు. రికార్డుల ని ర్వహణ, వివరాల నమోదు తీరు ను అభినందించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేం ద్రాన్ని సందర్శించి వైద్యాధికారి డాక్టర్ శాలినిని ఆసుపత్రిలో అం దిస్తున్న వైద్య సేవల గురించి అ డిగి తెలుసుకున్నారు. రక్తహీనత తో బాధపడుతున్న బాలికలకు ఐరన్ మాత్రలు, సిరప్‌లు అంది స్తున్నామని, గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని ఆ మె వివరించారు. బీపీ, మధుమే హం బాధితులకు కూడా వైద్య సే వలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెలా బీపీ బాధితులు, మ ధుమేహ బాధితులు వైద్య సేవల కోసం వస్తున్నారని వెల్లడించా రు.గ్రామంలో ఫ్లోరోసిస్ కేసులు ఏమైనా ఉన్నాయా అని ఆయన ప్రశ్నించగా, 2024-25 వరకు ని ర్వహించిన సర్వేలో ఎలాంటి ఫ్లో రోసిస్ కేసులు నమోదు కాలేదని డాక్టర్ శాలిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గతంలో ఫ్లోరైసిస్ పై కృషిచేసిన కంచికట్ల సుభాష్ తోపాటు, గ్రామస్తులతో మాట్లాడుతూ గతంలో ఫ్లోరోసిస్ పరి స్థితులు, ప్రస్తుతం మిషన్ భ గీరథ వచ్చిన తర్వాత రక్షిత మం చి నీటి సరఫరా వ్యత్యాసాలను అడిగి తెలుసుకున్నారు.ఈ పర్య టనలో గ్రామస్థుల నుండి సమ స్యలను నేరుగా తెలుసుకున్న డాక్టర్ అనీవేష్ భట్టాచార్య, రక్షి త తాగునీటి సరఫరా వల్ల ఫ్లోరో సిస్ నియంత్ర ణలో వచ్చిన మా ర్పులను పరిశీ లించారు. శిక్షణ సహాయా కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి , మిషన్ భగీరథ ఎస్ ఈ నాగేశ్వ ర్‌రావు, తహసిల్దార్ శ్రీనివాస్, ఈఈ లక్ష్మీనారాయ ణ, డిఈ అజయ్ కుమార్, ప్ర యోగశాల ఇంచార్జ్ వీరారెడ్డి, డా క్టర్ శాలిని, సర్పంచ్ నరసింహ, ఉప సర్పం చ్ సైదులు, అధికారులు ఉన్నా రు.

రూ.40 వేల లంచం తీసుకుంటూ
ఏసీబీకి చిక్కిన ఎస్ఐ

ఆత్మహత్య కేసులో ఇరికిస్తానంటూ బాధితుడికి బెదిరింపులు

మొబైల్ ఫోన్ తిరిగి ఇచ్చేందు కు లంచం డిమాండ్

పెట్రోల్ బంక్ వద్ద ఏసీబీ ట్రాప్



ప్రజా దీవెన, ఆదిలాబాద్: అవినీ తి అధికారులపై ఏసీబీ కొరడా మరోసారి ఝళిపించింది. ఓ ఆ త్మహత్య కేసును అడ్డుపెట్టుకుని ఫిర్యాదుదారుడిని బెదిరిస్తూ రూ.40 వేల లంచం డిమాండ్ చే సిన పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ ఏసీబీ వలకు చిక్కారు. ఆదిలాబాద్ జి ల్లా బజార్‌హత్నూర్ పోలీస్ స్టేష న్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న జి. ర మేష్‌ను బుధవారం ఏసీబీ అధి కారులు ట్రాప్ చేసి పట్టుకున్నా రు. వివరాల్లోకి వెళ్తే.. ఓ అవివాహిత మహిళ ఆత్మహత్యకు సంబంధిం చిన కేసు (BNSS సెక్షన్ 194) లో ఫిర్యాదుదారుడిని నిందితుడి గా చేర్చకుండా ఉండటంతో పా టు, తన వద్ద ఉంచుకున్న అతడి మొబైల్ ఫోన్‌ను తిరిగి ఇచ్చేందు కు ఎస్ఐ లంచం డిమాండ్ చేసి నట్లు ఏసీబీ వెల్లడించింది. ఆత్మ హత్యకు ముందు మహిళ ఫిర్యా దుదారుడికి చివరి ఫోన్ కాల్ చే యడాన్ని ఆసరాగా చేసుకున్న ఎ స్ఐ, కేసులో ఇరికిస్తానంటూ బెదిరించినట్లు ఆరోపణలు ఉ న్నాయి. మొదట రూ.50 వేల లంచం అ డిగిన ఎస్ఐ, ఫిర్యాదుదారుడి అ భ్యర్థనతో రూ.40 వేలకు తగ్గిం చారు. దీంతో బాధితుడు ఏసీబీ ని ఆశ్రయించాడు. పక్కా ప్రణాళి కతో రంగంలోకి దిగిన ఏసీబీ అ ధికారులు, గ్రామ శివారులో ని ర్మాణంలో ఉన్న పెట్రోల్ బంక్ వ ద్ద ట్రాప్ ఏర్పాటు చేశారు. ఎస్ఐ సూచనల మేరకు సెంటరింగ్ బా క్సుల కింద ఫిర్యాదుదారుడు రూ.40 వేల నగదును ఉంచగా, ఏసీబీ అధికారులు లంచం వ్యవ హారాన్ని గుర్తించి చర్యలు చేప ట్టారు. అధికార హోదాను అడ్డుపెట్టుకు ని అక్రమంగా లబ్ధి పొందేందుకు ప్రయత్నించిన ఎస్ఐను అరెస్టు చేశారు. అనంతరం కరీంనగర్‌లో ని ఎస్పీఈ, ఏసీబీ కేసుల ప్రత్యే క న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించే ప్రక్రియ చేపట్టారు. ఈ కేసులో తదుపరి విచారణ కొన సాగుతోంది. ఫిర్యాదుదారుడి భ ద్రత దృష్ట్యా అతడి వివరాలను ఏసీబీ గోప్యంగా ఉంచింది.

లంచం అడిగితే 1064కు ఫిర్యా దు చేయండి

ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ప్రజలు ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయవచ్చు. వాట్సాప్: 9440446106, ఫేస్‌బుక్: Tel angana ACB, ఎక్స్ (ట్విట్టర్): @Telangana ACB ద్వారా కూ డా సంప్రదించవచ్చు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రముఖ బహి రంగ ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన ఏసీబీ క్యూఆర్ కోడ్ ద్వారా కూ డా ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యా దుదారుల పేర్లు, వివరాలను గో ప్యంగా ఉంచుతామని ఏసీబీ స్ప ష్టం చేసింది.

అమరురాలైన కండక్టర్ ప్రవల్లికకు నకిరేకల్‌లో ఘన నివాళి



నకిరేకల్ : ఖమ్మం జిల్లా మణుగూరు డిపో మహిళ కండక్టర్ శ్రీ ప్రవల్లిక అకాల మర ణంనకు సంతా పంగా నకిరేకల్ నియో జకవర్గ కార్మికులు, నకిరేకల్ ఆర్టీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నకిరేకల్ సెంటర్‌లో ఘనంగా నివాళులు అర్పించారు. బుధవారం రాత్రి నకిరేకల్ సెంటర్ లో కార్మికులు కొవ్వొత్తులు వెలిగించి, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పురం పుల్లయ్య, ఎం.ఏ. మన్నన్, నాగాచారి, రాంబాబు, సోముల సత్తయ్య, కే.వి.రెడ్డి, శ్రీను, మజీద్, సుదర్శన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి బాధ్యత సర్పంచులు అధికారులదే

తుంగతుర్తిలో రూ.2000 కోట్లతో అభివృద్ధి పనులు

ఎమ్మెల్యే మందులసామేలు



ప్రజా దీవెన, తుంగతుర్తి: తుంగతుర్తి నియోజకవర్గంలో సుమారు రూ.2000 కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధిలో స్థానిక సర్పంచులు, అధికారులదే కీలక పాత్ర అని అన్నారు. ప్రభుత్వం నుంచి మంజూరవుతున్న నిధులను సద్వినియోగం చేసుకొని గ్రామాలను అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని కోరారు. గ్రామాల అభివృద్ధిలో రోడ్లు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ పనులు ముఖ్యమని తెలిపారు. తుంగతుర్తి నుంచి రావులపల్లి రోడ్డు వరకు నూతన ఆర్ అండ్ బి రోడ్డును తక్షణమే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తుంగతుర్తి సర్కిల్ పరిధిలోని పంచాయతీరాజ్ రోడ్ల పనులపై డీఈ లింగ నాయక్ నిర్లక్ష్యంపై సభలోనే ఆగ్రహం వ్యక్తం చేశారు. పనిచేయడం ఇష్టం లేకపోతే ఇతర ప్రాంతాలకు వెళ్లిపోవాలని హెచ్చరించారు. మండలంలో 329 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, ప్రతి గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేయాలని సంబంధిత డీఈని కోరారు. పనుల ప్రస్తుత ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. మండలంలో సుమారు 500 పైచిలుకు బెల్ట్ షాపులు న్నందున పేద ప్రజలు మద్యానికి బానిసలై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే వాటిపై చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ సీఐని కోరారు. తుంగతుర్తి మండలంలో ఉన్న ప్రభుత్వ భూములపై పూర్తి నివేదిక ఇవ్వాలని తహసీల్దార్ దయానందంను కోరారు. రానున్న రోజుల్లో సుమారు వెయ్యి మంది విద్యార్థులకు ఉచిత విద్య, వసతి, బోధనతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రారంభం కానుందని, పేద విద్యార్థులకు మంచి విద్యాబోధన అందుతుందని తెలిపారు. ఏరియా దవాఖానా అందుబాటులోకి వస్తే ప్రతి ఒక్కరికి ఉచిత వైద్యం అందుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎల్-నినో ప్రభావంతో సాగు, తాగునీరు, విద్యుత్ సమస్యలు రానున్నాయని, రైతులు వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని కోరారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు మండల కేంద్రాల్లో నివాసం ఉండి, గ్రామాల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు. సర్వసభ్య సమావేశానికి హాజరైన ప్రతి అధికారితో మమేకమై సమస్యలను అడిగి తెలుసుకుంటూ, ప్రత్యేక నిధులు మంజూరు చేస్తూ ఎమ్మెల్యే తనదైన శైలిలో చమత్కరించారు. సమావేశానికి డుమ్మా కొట్టిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం సర్పంచులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దయానందం, ఎంపీడీవో చలపతి, పీఏసీఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు, మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు రేగటి రవి గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

కూచిపూడి గ్రామ సర్పంచ్ భర్త కాంట్రాక్టు పనులకు సిబ్బంది వినియోగం

సిబ్బందిని అడిగితే అడ్డగోలుగా సమాధానాలు.

నెలల తరబడి గ్రామంలో పారిశుధ్య పనులకు మంగళం

జాడలేని సర్పంచ్... అంతా నా ఇష్టం అన్నట్టుగా వ్యవహరిస్తున్న సర్పంచ్ భర్త.



ప్రజా దీవెన,కోదాడ: మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో సర్పంచ్ భర్త కాసాని వెంకటేశ్వర్లు ఆగడాలు రోజు రోజుకి శృతి మించుతున్నాయి. తన సొంత కాంట్రాక్ట్ పనులకు సిబ్బందిని వినియోగిస్తూ అంతా నా ఇష్టం అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. సిబ్బందిని అడిగితే పొంతనలేని సమాధానాలు చెప్తూ సర్పంచ్ భర్తను వెనకేసుకొస్తున్నారు. తుఫాన్ ప్రభావంతో గ్రామంలో పారిశు ద్యం అస్తవ్యస్తంగా ఉన్నా పాలకవర్గం పట్టించుకోవడం లేదు. అసలు సర్పంచ్ జాడ లేనే లేదు అని గ్రామస్థులు వాపోతున్నారు.ఈ విషయమై సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ సిబ్బంది అక్కడే పని చేస్తూ ఉండడంతో సర్పంచ్ భర్త ప్రమేయం ఎంత ఉందో అర్థమవుతుంది. గతంలో కూడా సర్పంచ్ భర్త గ్రామపంచాయతీ వ్యవహారాల్లో ప్రత్యక్షంగా పరోక్షంగా పెత్తనం చేలాయిస్తున్నాడని పలువురు వార్డు సభ్యులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పిర్యాదు చేయడం జరిగింది. అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కేసీఆర్ సీఎం కావాలని సైకిల్ యాత్ర

ఎర్రవెల్లి,: ఉమ్మడి పాలనలో ఆగమైన తెలంగాణ వ్యవసాయాన్ని పండుగ చేసిన పదేండ్ల కేసీఆర్ పాలనలో పసిడి సిరులు కురిపించిన పంట పొలాలు, కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రపూరిత నిర్లక్ష్యంతో సుక్కనీరులేక నోర్లు తెరుస్తున్న పరిస్థితిని, రైతుల ఆవేదనను తెలుసుకుంటూ.. తెలంగాణ వ్యవసాయం తిరిగి గాడిన పడాలంటే కేసీఆర్ గారు తిరిగి ముఖ్యమంత్రి కావాలనే ఆకాంక్షను ప్రకటిస్తూ.. సైకిల్ యాత్ర చేపట్టింది గోదావరిఖనికి చెందిన బొడ్డు రవీందర్, పెద్దపెల్లి పట్టణ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో... యువత. గోదావరిఖని కి చెందిన మాజీ కార్పొరేటర్ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు బొడ్డు రవీందర్ ఆధ్వర్యంలో పదిమంది యువకులు కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ నుంచి కొండపోచమ్మ సాగర్ దాకా 8 రోజుల పాటు సుమారు 400 కిలోమీటర్ల మేర సైకిల్ యాత్రద్వారా చేరుకున్నారు. అనంతరం తెలంగాణ తొలిముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారిని వారి ఎర్రవెల్లి నివాసంలో కలిసి తమ యాత్రావివరాలను కేసీఆర్ గారికి తెలిపారు. తమ సైకిల్ యాత్ర సందర్భంగా.. సాగునీరు లేక కరెంటు రాక బోర్లు ఎండిపోయి పంటలు ఆగమై ఆవేదన చెందుతున్న రైతుల దు:ఖాన్నికేసీఆర్ గారికి వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలతో వ్యవసాయం తో పాటు, తెలంగాణలో ప్రతీరంగం ఆగమైపోయిందనే వేదన సర్వత్రావ్యక్తమౌతున్నదనే విషయాన్ని కేసీఆర్ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఎండిపోయిన వరికంకులను చూయిస్తూ కేసీఆర్ గారికి రైతన్నల దీనస్థితిని సైకిల్ యాత్రికులు వివరించారు. ఈ సందర్భంగా వారు తెచ్చిన గోదావరి జలాలను కేసీఆర్ గారికి అందించారు.. ఈ సందర్భంగా కేసీఆర్ గారు సైకిల్ యాత్ర నిర్వహించిన బొడ్డు రవీందర్ బృందానికి శు భాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ప్రజా అభిప్రాయాలను తెలుసుకున్న అధినేత ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయని స్పష్టం చేశారు. ఈ సైకిల్ యాత్రలో... ఉప్పు రాజ్ కుమార్, కాసిపాక వాసు, ఆరేపల్లి సరీష్, మేకల నవీన్ కుమార్, పారిపల్లి అనిల్ కుమార్, గుండెవేన శ్రీనివాస్ యాదవ్, మంచినీళ్ల రాకేష్, ముత్యం లక్ష్మణ్ గౌడ్, అమ్ము కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో భూ వివాదాల పరిష్కారమా ?

జనగామ కలెక్టర్ ఉత్తర్వులపై హైకోర్టు తీవ్ర అభ్యంతరం

ఆదేశాలు తాత్కాలికంగా సస్పెండ్





ప్రజా దీవెన, హైదరాబాద్: ప్రభు త్వ కార్యాలయాల్లో ప్రజల ఫి ర్యాదుల పరిష్కారానికి ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) విని యోగిస్తున్న తీరుపై తెలంగాణ హైకోర్టు కీలక ప్రశ్నలు లేవనెత్తిం ది. ముఖ్యంగా ప్రజల ఆస్తి హ క్కులకు సంబంధించిన భూ వి వాదాల్లో ఏఐ రూపొందించిన స మాచారాన్ని ఆధారంగా చేసుకు ని అధికారులు నిర్ణయాలు తీసు కోవడంపై తీవ్ర అభ్యంతరం వ్య క్తం చేసింది. ఈ క్రమంలో జనగా మ జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఉత్త ర్వులను తాత్కాలికంగా నిలిపివే స్తూ కీలక ఆదేశాలు జారీ చేసిం ది. వివరాల్లోకి వెళితే..జనగామ జిల్లా దేవరుప్పుల మండలం పెద్ద మడూరు గ్రామానికి చెందిన మే డిపల్లి కొమురయ్య తన భూ వి వాదంపై హైకోర్టును ఆశ్రయించా రు. ప్రత్యర్థులు సమర్పించిన ఫి ర్యాదుపై జిల్లా కలెక్టర్ గత సె ప్టెంబర్ 8న ఉ త్తర్వులు జారీ చే శారని, అయితే తన వాదనలు వినకుండానే, భూమికి సంబం ధించిన రికార్డులు, వాస్తవాలను పూర్తిస్థాయిలో పరిశీలించకుం డానే ఏకపక్ష నిర్ణయం తీసుకు న్నారని పిటిషనర్ ఆరోపించారు.

ఏఐతో ఉత్తర్వుల తయారీపై అభ్యంతరం

పిటిషనర్ తరఫున న్యాయవాది ఎం. మాధవరెడ్డి వాదనలు విని పిస్తూ.. అధికారులు ఏఐ టూల్స్ ద్వారా రూపొందించిన సమా చా రాన్ని ఆధారంగా చేసుకుని ఉత్త ర్వులు జారీ చేశారని, స్వతంత్రం గా విచారణ జరిపి నిర్ణయం తీ సుకోలేదని కోర్టు దృష్టికి తీసుకె ళ్లారు. ఈ వ్యవహారంపై జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ విచారణ చేపట్టారు.భూమి, ఆస్తి హక్కు ల కు సంబంధించిన వివాదాల్లో సం బంధిత పత్రాలను క్షుణ్ణంగా పరి శీలించడం, వాస్తవాలను నిర్ధారిం చడం, ఇరుపక్షాల వాదనలు వి నడం అధికారుల బాధ్యత అని కోర్టు స్పష్టం చేసింది. కేవలం ఏఐ రూపొందించిన సమాచారంపై ఆ ధారపడి కీలక నిర్ణయాలు తీసు కోవడం సమంజసం కాదన్న అ భ్యంతరాలను పరిగణనలోకి తీ సుకుంది.

కలెక్టర్ ఉత్తర్వులకు తాత్కాలిక బ్రేక్.. అధికారులకు నోటీసులు!

ఇరుపక్షాల వాదనలు పరిశీలించి న హైకోర్టు.. సెప్టెంబర్ 8న జనగా మ కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వు లను తాత్కాలికంగా నిలిపివే సిం ది. ఈ వ్యవహారంపై రెవెన్యూ శా ఖ ముఖ్య కార్యదర్శి, జనగామ జిల్లా కలెక్టర్, దేవరుప్పుల తహ సీల్దార్‌తో పాటు సంబంధిత పై వేటు వ్యక్తులకు నోటీసులు జారీ చేసింది. ఈ ఘటనపై ప్రభుత్వం దృష్టి సారించిందని అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ హరిత కోర్టు కు వివరించారు. తదుపరి చర్య లపై అడ్వకేట్ జనరల్ కార్యాల యాన్ని సంప్రదించినట్లు తెలిపా రు.

బాధ్యులపై చర్యలేమిటి? 18న మరోసారి విచారణ.

ఈ వ్యవహారంలో బాధ్యులైన అ ధికారులపై రాష్ట్ర ప్రభుత్వం ఇ ప్పటివరకు తీసుకున్న చర్యలు ఏమిటి? ఇకపై ఎలాంటి చర్యలు తీసుకోబోతోంది? అనే వివరాల ను సమర్పించాలని అడ్వకేట్ జ నరల్ ఏ. సుదర్శన్ రెడ్డిని హైకో ర్టు ఆదేశించింది. తదుపరి విచా రణను నవంబర్ 18వ తేదీకి వా యిదా వేసింది.

టెక్నాలజీకి హద్దులు ఉండాలా?

ప్రభుత్వ పాలనలో ఏఐ వినియో గం పెరుగుతున్న నేపథ్యంలో ఈ ఘటన చర్చనీయాంశంగా మా రింది. ఫిర్యాదుల నమోదు, స మాచార విశ్లేషణ, ఉత్తర్వుల ముసాయిదాల తయారీలో ఏఐ ఉపయోగపడవచ్చు. అయితే ప్ర జల భూములు, ఆస్తి హక్కుల ను ప్రభావితం చేసే నిర్ణయాలను యంత్రాలు రూపొందించిన స మాచారానికే పరిమితం చేయ డం ప్రమాదకరమనే ఆందోళ న లు వ్యక్తమవుతున్నాయి. పరిపా లనలో వేగం కోసం సాంకేతికత ను వినియోగించినా.. తుది నిర్ణ యం తీసుకునే ముందు వాస్త వాలను స్వయంగా పరిశీలించ డం, సంబంధిత వ్యక్తులకు న్యా యం చేయడం అధికారుల బా ధ్యత. జనగామ భూ వివాదంపై హైకోర్టు జారీ చేసిన ఆదేశాలు ప్ర భుత్వ యంత్రాంగంలో ఏఐ విని యోగం, అధికారుల జవాబు దా రీతనంపై కీలక చర్చకు తెరలేపా యి.

రాష్ట్రీయ ఏక్తా దివస్ వేడుకలు విజయవంతం

నల్లగొండ జిల్లా బృందానికి కలెక్టర్, ఎస్పీ అభినందనలు..

15 మందికి ప్రశంసాపత్రాలు అందజేత



ప్రజా దీవెన, నల్లగొండ టౌన్ : దేశ ఐక్యత, సమగ్రత, జాతీయ సమైక్యతా స్ఫూర్తిని చాటిచెప్పే రాష్ట్రీయ ఏక్తా దివస్--2026 వేడుకలు ఘనంగా ముగిశాయి. గుజరాత్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకలు, పరేడ్‌లో పాల్గొన్న నల్లగొండ జిల్లా బృందానికి జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా నోడల్ అధికారిగా వ్యవహరించిన మహమ్మద్ అక్బర్ అలీ వివరాల ప్రకారం.. కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యేల సూచనల మేరకు జిల్లాలోని వివిధ రంగాలకు చెందిన 15 మందిని ఎంపిక చేశారు. నోడల్ అధికారి మహమ్మద్ అక్బర్ అలీ ఆధ్వర్యంలో ఈ బృందం గుజరాత్‌లో జరిగిన జాతీయ స్థాయి రాష్ట్రీయ ఏక్తా దివస్ వేడుకల్లో పాల్గొంది. ఈ సందర్భంగా దేశంలోని వివిధ రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే శకటాలను వీక్షించడంతో పాటు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన స్టాచ్యూ ఆఫ్ యూనిటీని సందర్శించి, సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ సమైక్యతా సందేశాన్ని స్మరించుకున్నారు.

ఏర్పాట్లలో ప్రభుత్వ శాఖల సహకారం

తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు డీజీ, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ బృందం ఈ కార్యక్రమానికి అవసరమైన సహకారం అందించింది. జిల్లా నుంచి గుజరాత్‌కు వెళ్లేందుకు బస్సుల ఏర్పాటు, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ప్రయాణ సౌకర్యం, టిఫిన్, అల్పాహారం, భోజనం, రాత్రి భోజనం, తాగునీరు వంటి వసతులు కల్పించారు. రెండు రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రత్యేక ఆహ్వానితుల కోసం వైద్య బృందాలను కూడా అందుబాటులో ఉంచారు. తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, జాతీయ స్థాయి వేడుకల్లో విజయవంతంగా పాల్గొన్న నల్లగొండ జిల్లా 15 మంది బృంద సభ్యులను కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రశంసించారు. ఈ సందర్భంగా వారికి ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. జాతీయ సమైక్యతా వేడుకల్లో నల్లగొండ జిల్లా తరపున పాల్గొని జిల్లాకు గుర్తింపు తీసుకొచ్చిన బృంద సభ్యులను పలువురు అభినందించారు.

రైతుల సమక్షంలోనే భూ సమస్యల పరిష్కారం

వచ్చే ఏడాదిలోగా రీ సర్వే పూర్తి చేస్తాం: పొంగులేటి

హైదరాబాద్, నవంబరు 4 : రైతుల ప్రయోజనాల కోసమే రాష్ట్రంలో భూముల రీ సర్వే చేపడుతున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. భూ సమస్యల పరిష్కారం రైతుల సమక్షంలోనే జరగాలని అధికారులను ఆదేశించారు. రీ సర్వే జరిగే గ్రామాల్లో ప్రతీ రోజూ తహసీల్దార్లు పర్యటించాలని, ఆర్డీవోలు, అదనపు కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించడమే కాకుండా వారానికి ఒకసారి గ్రామాలకు వెళ్లాలని సూచించారు. వచ్చే ఏడాదిలోగా రాష్ట్రంలోని ప్రతీ అంగుళం భూమి సమగ్రంగా సర్వే చేసి భూయజమానులకు వివాద రహిత భూ హక్కులు కల్పించడమే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలకు సంబంధించిన భూ సమస్యలపై బుధవారం మేడ్చెల్ జిల్లా కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ఉద్దేశపూర్వకంగా ప్రజలను ఇబ్బందులకు గురిచేసే అధికారులపై తక్షణం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మంచి పనులు చేసే అధికారులను అదే స్థాయిలో గౌరవిస్తామని చెప్పారు. 22ఏ వివాదానికి సంబంధించి ఇప్పటి వరకు ఇచ్చిన ఆదేశాల్లో, ఉత్తర్వుల్లో కవర్ కాని అంశాలు ఉంటే పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రీ సర్వే జరుగుతున్న గ్రామాల్లో కలెక్టర్లు పర్యటించడం లేదని మంత్రి ఆక్షేపించారు. వారంలో ఒక్క రోజు కూడా గ్రామాలకు వెళ్ల లేని పరిస్థితి ఉంటే ఎలా అని ప్రశ్నించారు.

గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదుపై బీఆర్ఎస్ ప్రత్యేక దృష్టి

నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అప్పీల్

నగరంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను నమోదు చేయించాలి

గత అనుభవాలను దృష్టిలో పె ట్టుకుని అప్రమత్తంగా ఉండాలి

నాలుగైదు రోజుల్లో ప్రతి ఒక్క రూ బాధ్యత తీసుకోవాలి





ప్రజా దీవెన, నల్లగొండ: గ్రాడ్యు యేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీ సుకోవాలని, అర్హులైన ప్రతి పట్ట భద్రుడిని ఓటరుగా నమోదు చే యించే బాధ్యత పార్టీ నాయకు లు, కార్యకర్తలు తీసుకో వాలని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు కా ర్యక్రమంలో భాగంగా బుధవారం తన క్యాంపు కార్యాలయంలో న ల్లగొండ నగర ముఖ్య నాయకు లు, ఓటర్ ఎన్‌రో లర్లతో ప్రత్యేక సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశానికి శాసన మండలి స భ్యుడు మంకెన కోటిరెడ్డి, జెడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్ రె డ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ల నమో దు గడువుకు కేవలం నాలుగైదు రోజులే సమయం ఉన్నందున నా యకులు, ఎన్‌రోలర్లు వేగం పెం చాలని సూచించారు. ప్రతి డివి జన్‌లోని ముఖ్య నాయకులు ఇంటింటికీ వెళ్లి అర్హులైన పట్టభ ద్రుల వివరాలు సేకరించి, వారి పేర్లను ఓటర్ల జాబితాలో నమో దు చేయించాలని కోరారు. అంద రూ సమన్వయంతో పనిచేసి ఈ కొద్ది రోజులను పూర్తిగా ఓటర్ల న మోదు కార్యక్రమానికే కేటాయిం చాలని పిలుపునిచ్చారు.

గత పోరపాట్లు పునరావృతం కావొద్దు: బండా నరేందర్ రెడ్డి

జెడ్పీ మాజీ చైర్మన్ బండా నరేం దర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి నా యకుడు ఓటర్ల నమోదు బా ధ్య తను వ్యక్తిగతంగా తీసుకోవా ల ని అన్నారు. నగరంలోని ప్రతి వీ ధిలో పర్యటిస్తూ పట్టభద్రులకు ఓటు నమోదు ప్రాధాన్యతను వి వరించాలని సూచించారు. గతం లో ఓటర్ల నమోదు సరిగా జర గకపోవడంతో స్వల్ప మెజార్టీతో ఓటమి ఎదుర్కోవాల్సి వచ్చింద ని గుర్తుచేస్తూ, ఈసారి అటువం టి పరిస్థితులు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీ సుకోవాలని కోరారు.

నమోదు విషయంలో నిర్లక్ష్యం వద్దు: మంకెన కోటిరెడ్డి

ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి మా ట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మ కంగా తీసుకోవాలని అన్నారు.ఈ ఎన్నికల్లో పార్టీకి వచ్చే ఫలితాలు భవిష్యత్ రాజకీయ పరిణామా లపై ప్రభావం చూపుతాయని పే ర్కొన్నారు. ప్రతి పట్టభద్రుడిని ఓ టరుగా నమోదు చేయించడం వి జయానికి తొలి అడుగు అని, ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా నాయకులు, కార్య కర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ నాయ కత్వంలో బీఆర్ఎస్ తిరిగి అధి కారంలోకి రావాలనే లక్ష్యంతో పా ర్టీ శ్రేణులు పనిచేయాలని ఆయ న పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్పొరే షన్ మాజీ చైర్మన్ కటికం సత్త య్య గౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, రాష్ట్ర కా ర్యదర్శి నిరంజన్ వలి, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మం ద డి సైదిరెడ్డి, బక్క పిచ్చయ్య, సిం గం రామ్మోహన్, అభిమన్యు శ్రీని వాస్, నగర పార్టీ అధ్యక్షుడు భు వనగిరి దేవేందర్, కార్పొరేటర్లు మారగోని భవాని గణేష్, పెరిక యాదయ్య, పేర్ల మల్లీశ్వరి అశో క్, రత్నగిరి తారకమ్మ శ్రీనివాస్, కుందూరు దీపికా ప్రవీణ్ రెడ్డి, బాణావత్ దీప్లా, దొడ్డి రమేష్, గోపగోని స్వాతి రాజశేఖర్, మా జీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రె డ్డి, జమాల్ ఖాద్రి, బొజ్జ వెంకట య్య, సింగం లక్ష్మి, యాట జయ ప్రద రెడ్డి, పెరిక కరుణ్, జయరా జ్, కన్నారావు, శ్యాంసుందర్, అ యితగోని జనార్దన్ గౌడ్, అష్టల్, అశ్వాక్, కంచర్ల విజయ తదిత రులు పాల్గొన్నారు.

చదువు మానేసిన విద్యార్థులను గుర్తించి బడిలో చేర్పించాలి

పిల్లలను ఆసక్తి ఉన్న రంగంలో ప్రోత్సహించాలి

జిల్లా కలెక్టర్ బి చంద్ర శేఖర్





ప్రజా దీవెన, నల్లగొండ: నల్లగొండ జిల్లాలో బడి మానేసిన పిల్లల ను గుర్తించి, వారిని తిరిగి పాఠశా లల్లో చేర్పించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవర్, యూనిసెఫ్ అధికార ప్రతినిధి ఫిలిప్ లతో కలిసి బాలల సంరక్షణ మరియు బలోపేతం పై నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు వివిధ కారణాలతో మధ్యలోనే చదువు మానేయకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలకు, కళాశాలలకు హాజరుకాని పిల్లలను గ్రామాల వారీగా గుర్తించి, వారి తల్లిదండ్రులతో మాట్లాడి విద్య ప్రాముఖ్యతను వివరించాలని బాల కార్మికులు,బాల్య వివాహాలు,ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ పరిస్థితులు తదితర కారణాలతో చదువుకు దూరమైన పిల్లలను గుర్తించి, వారికి ప్రభుత్వ పాఠశాలల్లో తిరిగి ప్రవేశం కల్పించాలని అలాగే క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో లాంటి రంగాల్లో ఆసక్తి ఉన్నా వారిని ప్రోత్సహించాలని తెలిపారు. ప్రతి విద్యార్థి విద్యను కొనసాగించేలా ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు గ్రామస్థాయి అధికారుల సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదకర వృత్తులలో చేసే పిల్లలు,ఇటుక బట్టీలలో పనిచేసే పిల్లలను గుర్తించి వారికి తగిన రక్షణ, పునరావాసం, విద్య మరియు అవసరమైన సహాయాన్ని అందించాలని ఆదేశించారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు బాలల సంరక్షణ కు కమిటీలను బలోపేతం చేసి, బాలల సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో విద్యార్థులు చెదు మార్గంలో వెళ్లకుండా సక్రమ మార్గంలో వెళ్లేలా చూడాలని అన్నారు.యూనిసెఫ్ ప్రతినిధి ఫిలిప్ మాట్లాడుతూ బాలల సంరక్షణ, వారి హక్కుల పరిరక్షణ కోసం "యువ నేస్తం" అనే కార్యక్రమం ఒక రక్షణ కవచంలా పని చేస్తుందని, ఈ కార్యక్రమం ద్వారా చెదు మార్గంలో వెళ్లే పిల్లలను గుర్తించి వారికి సూచనలు చేస్తూ పునరావాసం కల్పించి వారి జీవితాలను నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని కోరారు. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, అదనపు ఎస్పి రమేష్, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి,జిల్లా సంక్షేమ అధికారి లావణ్య, డి ఈ ఓ సుసింధర్ రావు, డి ఐ ఈ ఓ దస్రు నాయక్, డి పి ఓ తరుణ్ చక్రవర్తి ,డి వై ఎస్ ఓ అక్బర్ అలీ, ఆర్ సి ఓ లు, డి సి ఓ, సంక్షేమ శాఖ అధికారులు తదితరులు హాజరయ్యారు.

తొలి వన్డేలో కివీస్‌పై భారత్ ఘనవిజయం

కివీస్‌తో తొలి వన్డేలో 5 వికెట్ల తేడాతో భారత్ గెలుపు

వర్షం కారణంగా లక్ష్యాన్ని 143 పరుగులకు కుదింపు

విరాట్ కోహ్లీ అద్భుతమైన 74 పరుగుల ఇన్నింగ్స్

భారత పేసర్లు అర్ష్‌దీప్, గుర్నూర్, కంబోజ్ అద్భుత ప్రదర్శన

185 పరుగులకే కుప్పకూలిన న్యూజిలాండ్ జట్టు



ఆక్లాండ్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డేలో టీమిండియా డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. వర్షం పదేపదే అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్‌లో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (74) క్లాస్ ఇన్నింగ్స్‌తో జట్టును గెలిపించాడు. ఈ విజయంతో ఐదు వన్డేల సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యంలో నిలిచింది. అంతకుముందు టాస్ గెలిచిన భారత్ ఫీల్డింగ్ ఎంచుకుంది. భారత యువ పేస్ త్రయం అర్ష్‌దీప్ సింగ్, గుర్నూర్ బ్రార్, అన్షుల్ కంబోజ్ అద్భుతంగా రాణించారు. మేఘావృతమైన వాతావరణాన్ని సద్వినియోగం చేసుకుంటూ కివీస్ బ్యాటర్లను ఆరంభం నుంచే ఒత్తిడిలోకి నెట్టారు. అర్ష్‌దీప్ సింగ్ 4 వికెట్లతో చెలరేగగా, గుర్నూర్ 3, అన్షుల్ 2 వికెట్లు పడగొట్టారు. వీరి దెబ్బకు న్యూజిలాండ్ జట్టు 40.2 ఓవర్లలో 185 పరుగులకే కుప్పకూలింది. కివీస్ జట్టులో ఓపెనర్ టిమ్ సీఫెర్ట్ (38), గ్లెన్ ఫిలిప్స్ (30) కాసేపు నిలదొక్కుకునే ప్రయత్నం చేశారు. అయితే చివర్లో బ్లెయిర్ టిక్నర్ కేవలం 23 బంతుల్లో 4 సిక్సర్లతో 34 పరుగులు చేసి అనూహ్యంగా మెరిశాడు. అయినప్పటికీ కివీస్ జట్టు 200 పరుగుల మార్కును కూడా దాటలేకపోయింది. లక్ష్య ఛేదనలో టీమిండియా ఆరంభంలోనే ఒక వికెట్ కోల్పోయినా, విరాట్ కోహ్లీ తన క్లాస్ ఆటతీరుతో ఆకట్టుకున్నాడు. వన్డే ఫార్మాట్‌లో తన 80వ అర్ధశతకాన్ని నమోదు చేసిన కోహ్లీ, మరో ఓపెనర్ శుభ్‌మన్ గిల్ (37)తో కలిసి రెండో వికెట్‌కు 113 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. భారత ఛేదన సమయంలో వర్షం రెండుసార్లు అంతరాయం కలిగించడంతో డక్‌వర్త్ లూయిస్ పద్ధతి (డీఎల్ఎస్) ప్రకారం లక్ష్యాన్ని 32 ఓవర్లలో 143 పరుగులుగా సవరించారు. ఈ భాగస్వామ్యంతో భారత్ విజయం దాదాపు ఖాయమైంది. అయితే, లక్ష్యానికి చేరువవుతున్న సమయంలో భారత్ వరుసగా వికెట్లు కోల్పోయి కాస్త తడబడింది. అయినప్పటికీ, చివరకు 22.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 143 పరుగులు చేసి సునాయాసంగా విజయాన్ని అందుకుంది.

రోహిత్ భాయ్ చేసిన ఆ రనౌటే మ్యాచ్‌కు టర్నింగ్ పాయింట్: గిల్

న్యూజిలాండ్ తో వన్డే సిరీస్ ను భారత జట్టు విజయంతో ప్రారంభించింది. ఆక్లాండ్‌లోని ఈడెన్ పార్క్ వేదికగా జరిగిన తొలి వన్డేలో 5 వికెట్ల తేడాతో (డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం) కివీస్‌పై ఘన విజయం సాధించింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్, విజయం అనంతరం మాట్లాడుతూ జట్టు ప్రదర్శనపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశాడు. ముఖ్యంగా సీనియర్ ఆటగాడు రోహిత్ శర్మ చేసిన ఒకే ఒక్క రనౌట్, మ్యాచ్ గతిని పూర్తిగా మార్చేసిందని ప్రశంసించాడు.

మ్యాచ్ అనంతరం గిల్ మాట్లాడుతూ, "మా బౌలింగ్, ఫీల్డింగ్ ఈరోజు చాలా అద్భుతంగా ఉన్నాయి. ముఖ్యంగా రోహిత్ భాయ్ చేసిన రనౌట్ ఆటలో పరిస్థితిని మా వైపు తిప్పింది. అదే మ్యాచ్‌కు కీలక మలుపు అని నేను భావిస్తున్నాను. మిచెల్, ఫిలిప్స్ మధ్య భాగస్వామ్యం ప్రమాదకరంగా మారుతున్న దశలో ఆ వికెట్ పడటం మాకు ఎంతో కలిసొచ్చింది. వారు గతంలో భారత్‌లో కూడా అద్భుతంగా ఆడారు. వారిద్దరినీ విడదీయడం కీలకం అయింది. ఓవరాల్‌గా ఇది ఒక గొప్ప జట్టు ప్రదర్శన" అని వివరించాడు. యువ బౌలర్ల ప్రదర్శనపై గిల్ ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించాడు. "ఇక్కడి పరిస్థితులకు అన్షుల్ కంబోజ్ లాంటి బౌలర్ కరెక్ట్‌గా సరిపోతాడు. అతను ఎప్పుడూ చురుగ్గా ఉంటూ బంతిని సీమ్ చేయడానికి ప్రయత్నిస్తాడు. పాత బంతితోనూ అతను చాలా ప్రభావవంతంగా ఉంటాడు. మరోవైపు, వికెట్ నుంచి పెద్దగా సహకారం అందని సమయంలో గుర్నూర్ బ్రార్ తన పేస్, అదనపు బౌన్స్‌తో ప్రభావం చూపగలడు. ఇవాళ వారిద్దరూ బౌలింగ్ చేసిన తీరు చూడటానికి అద్భుతంగా అనిపించింది" అని అన్నాడు. వర్షం కారణంగా మ్యాచ్‌కు పలుమార్లు అంతరాయం కలగడం, లక్ష్యాన్ని కుదించడం వంటి అంశాలపై స్పందిస్తూ, "ఒక బ్యాటర్ క్రీజులో కుదురుకున్న తర్వాత వర్షం పడి ఆట ఆగితే తిరిగి ఏకాగ్రత సాధించడం అంత సులభం కాదు. వర్షం తర్వాత పిచ్ వేగం కొద్దిగా పెరిగింది, బంతి మరింత చురుగ్గా కదిలింది. లక్ష్యం కూడా తగ్గడంతో మేం మా సాధారణ ఆట ఆడేందుకే ప్రయత్నించాం. ఆ సమయంలో విరాట్ భాయ్ ఆడిన తీరు మా పనిని చాలా సులభతరం చేసింది" అని గిల్ పేర్కొన్నాడు. తదుపరి మ్యాచ్‌కు జట్టులో చేయాల్సిన మార్పులపై అడగ్గా, "ప్రత్యేకంగా మార్పులేమీ అవసరం లేదు. మాకు స్థిరత్వమే ముఖ్యం. ఇదే ప్రదర్శనను మళ్లీ మళ్లీ పునరావృతం చేయగలిగితే, మేం చాలా మంచి స్థితిలో ఉంటాం" అని ధీమా వ్యక్తం చేశాడు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 40.2 ఓవర్లలో 185 పరుగులకు ఆలౌట్ అయింది. వర్షం కారణంగా భారత్ లక్ష్యాన్ని 32 ఓవర్లలో 143 పరుగులుగా నిర్దేశించగా, జట్టు 22.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది.



వయసు పెరిగినా తగ్గని జోరు

"ఇంకా 21 ఏళ్ల అమ్మాయినే అనుకుంటా" అంటున్న సింధు



వరుసగా రెండు టోర్నీల్లో ఫైనల్ చేరి మళ్లీ పూర్వపు ఫామ్ అందుకున్న భారత స్టార్ షట్లర్ పీవీ సింధు.. ఇప్పుడు తన శారీరక దృఢత్వంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. డిసెంబరులో జరిగే బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ ఫైనల్స్‌కు పూర్తి ఫిట్‌నెస్‌తో సిద్ధమయ్యేందుకు కొరియా ఓపెన్ సహా తదుపరి టోర్నీలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించింది. "నాకిప్పుడు చిన్న వయసు కాదు. 31 ఏళ్లు. అయినా ఇంకా 21 ఏళ్ల అమ్మాయినే అనుకుంటా" అంటూ తన ఉత్సాహాన్ని చాటుకుంది. ఇటీవల జర్మనీలో జరిగిన హైలో ఓపెన్‌లో సింధు మహిళల సింగిల్స్ టైటిల్ గెలుచుకుంది. ఈ ఏడాది ఆమె ఖాతాలో చేరిన రెండో బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ టైటిల్ ఇది. అంతకుముందు జులైలో జపాన్ ఓపెన్ సూపర్ 750లో విజేతగా నిలిచింది. 2024 డిసెంబరు తర్వాత ఆమె గెలిచిన తొలి వ్యక్తిగత టైటిల్ కూడా అదే. మొత్తంగా సింధు ఇప్పటివరకు ఏడు వరల్డ్ టూర్ టైటిళ్లు సాధించింది. ఈ సీజన్‌లో పారిస్‌లో జరిగిన ఫ్రెంచ్ ఓపెన్‌లోనూ ఫైనల్ చేరిన ఆమె.. ప్రపంచ నంబర్‌వన్, పారిస్ ఒలింపిక్స్ ఛాంపియన్ అన్ సెయంగ్ చేతిలో ఓడింది. సుదీర్ఘ పర్యటన తర్వాత శరీరానికి విశ్రాంతి అవసరమని భావించి కొరియా ఓపెన్, జపాన్ మాస్టర్స్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు సింధు తెలిపింది. తొలుత అన్ని టోర్నీలు ఆడాలనుకున్నా, చివరకు శరీరం మాట వినాలని భావించినట్లు చెప్పింది. వరల్డ్ టూర్ ఫైనల్స్‌కు ముందు విశ్రాంతి తీసుకొని మరింత బలంగా కోర్టులోకి రావడమే తన లక్ష్యమని పేర్కొంది. 2027 జనవరి 4 నుంచి అమల్లోకి రానున్న 3ఐ15 పాయింట్ల స్కోరింగ్ విధానంపైనా సింధు స్పందించింది. ఇప్పటివరకు అమల్లో ఉన్న 21 పాయింట్ల విధానంతో పోలిస్తే కొత్త పద్ధతిలో ఆటగాళ్లు ఆరంభం నుంచే అప్రమత్తంగా ఉండాలని చెప్పింది. తొలి ఐదు, ఆరు పాయింట్లు కోల్పోతే ఆటలో సగం సమయం ముగిసినట్లేనని వివరించింది. ప్రత్యర్థికి సులభంగా పాయింట్లు ఇచ్చే అవకాశం ఉండదని, ప్రతి క్షణం చురుగ్గా ఆడాల్సి ఉంటుందని అభిప్రాయపడింది.

నంబర్ 3లో కోహ్లీ కింగ్

వన్డేల్లో 13 వేల పరుగులతో ప్రపంచ రికార్డు!

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మరో అరుదైన ఘనత సాధించాడు. వన్డే క్రికెట్ చరిత్రలో మూడో స్థానంలో బ్యాటింగ్ చేస్తూ 13 వేల పరుగులు పూర్తి చేసిన తొలి ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి వన్డేలో ఈ మైలురాయిని అందుకున్నాడు. ఈ మ్యాచ్‌కు ముందు కోహ్లీ ఖాతాలో మూడో స్థానంలో బ్యాటింగ్ చేస్తూ 12,988 పరుగులు ఉన్నాయి. ఈ క్రమంలో 13 వేల పరుగుల మైలురాయిని చేరుకోవడానికి అతడికి మరో 12 పరుగులు అవసరమయ్యాయి. న్యూజిలాండ్‌తో మ్యాచ్‌లో ఆ పరుగులు సాధించడంతో ఈ ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ జాబితాలో ఆస్ట్రేలియా దిగ్గజం రికీ పాంటింగ్ రెండో స్థానంలో ఉన్నాడు. అతడు తన కెరీర్‌లో మూడో స్థానంలో బ్యాటింగ్ చేస్తూ 12,662 పరుగులు సాధించాడు. కోహ్లీ ఈ సంఖ్యను అధిగమించి అగ్రస్థానంలో నిలిచాడు. శ్రీలంక మాజీ కెప్టెన్ కుమార సంగక్కర 9,747 పరుగులతో మూడో స్థానంలో ఉన్నాడు. వన్డేల్లో మూడో స్థానాన్ని తనకు అత్యంత అనుకూలమైన స్థానంగా మార్చుకున్న కోహ్లీ.. ఈ ఘనతతో మరోసారి తన స్థాయిని చాటుకున్నాడు. ఇప్పటికే అంతర్జాతీయ వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో రెండో స్థానంలో ఉన్న అతడు, రికార్డుల వేటను కొనసాగిస్తున్నాడు.

నా ఫేవరెట్ కెప్టెన్లు ఆ ఇద్దరే

నా కెప్టెన్సీ మాత్రం కష్టకాలంలో గడిచింది: సచిన్



భారత క్రికెట్ దిగ్గజం, మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ తన సుదీర్ఘ కెరీర్‌లో అత్యంత ఇష్టమైన కెప్టెన్ల పేర్లను వెల్లడించాడు. ఎందరో సారథుల కింద ఆడినప్పటికీ, సౌరవ్ గంగూలీ, మహేంద్ర సింగ్ ధోనీలే తన దృష్టిలో అత్యుత్తమ కెప్టెన్లని స్పష్టం చేశాడు. ఇటీవల అభిమానులతో జరిగిన ఒక ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో సచిన్ ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "మీరు ఆడిన వారిలో వ్యక్తిగతంగా మీకు ఇష్టమైన కెప్టెన్ ఎవరు?" అని ఒక అభిమాని అడిగిన ప్రశ్నకు సచిన్ బదులిచ్చాడు. "నాకు ఇష్టమైన కెప్టెన్ల విషయానికొస్తే, సౌరవ్ గంగూలీ, ఎంఎస్ ధోనీ కచ్చితంగా నా జాబితాలో అగ్రస్థానంలో ఉంటారు" అని తెలిపాడు. గంగూలీ కెప్టెన్సీలో సచిన్ 2003 ప్రపంచకప్ ఫైనల్ ఆడగా, ధోనీ సారథ్యంలో 2011లో ప్రపంచకప్ గెలిచిన జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. ఈ సందర్భంగా తన కెప్టెన్సీ అనుభవాలను కూడా సచిన్ గుర్తుచేసుకున్నాడు. "భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించడం గొప్ప గౌరవం. అయితే, ఆ సమయంలో నాకు పూర్తి స్వేచ్ఛ ఉండేది కాదు. నాకు నచ్చిన జట్టును పూర్తిగా ఎంచుకునే అవకాశం ఎప్పుడూ లేదు. 1990లలో ఉన్నదానికంటే బీసీసీఐ ఇప్పుడు చాలా ప్రొఫెషనల్‌గా మారింది. ఆ కాలంలో భారత క్రికెట్ చాలా చీకటి దశను చూసింది" అని వివరించాడు. ఇదే సమయంలో, దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమాపై సచిన్ ప్రశంసలు కురిపించాడు. "బవుమా స్ఫూర్తిని నేను ఎంతో ఆరాధిస్తాను. అతను జట్టును ముందుండి నడిపించి, దక్షిణాఫ్రికా క్రికెట్‌కు అద్భుతమైన ఫలితాలను అందించాడు. దక్షిణాఫ్రికా ఐసీసీ టైటిల్ గెలవడం ప్రపంచ క్రికెట్‌కు ఎంతో మంచిది" అని కొనియాడాడు. సచిన్ 1996 నుంచి 2000 మధ్య రెండుసార్లు భారత టెస్టు జట్టుకు కెప్టెన్‌గా 25 మ్యాచ్‌లలో బాధ్యతలు నిర్వర్తించాడు. 2000 మార్చిలో దక్షిణాఫ్రికాతో స్వదేశంలో సిరీస్ ఓటమి తర్వాత కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. ఆ తర్వాత 2007లో మరోసారి టెస్ట్ కెప్టెన్సీని చేపట్టమని కోరగా, తిరస్కరించాడు. దీంతో ఆ బాధ్యతలను ఎంఎస్ ధోనీకి అప్పగించిన విషయం తెలిసిందే.



గ్లామరస్ లుక్స్‌తో మరోసారి హాట్ టాపిక్‌గా మారిన సమంత!

సౌత్ ఇండియన్ లేడీ సూపర్‌స్టార్ సమంత రుత్ ప్రభు ఏది చేసినా అదొక సంచలనమే! తాజాగా ఆమె షేర్ చేసిన గ్లామరస్ ఫోటోషూట్ పిక్స్ తో పాటు 'సెలబ్రిటీ మాస్టర్‌చెఫ్ తమిళ' షోలో జరిగిన ఒక ఎమోషనల్ అండ్ స్వీట్ ఇన్సిడెంట్ ప్రస్తుతం ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది. రెడ్ డ్రేప్డ్ ఔట్‌ఫిట్‌లో రాయల్ లుక్‌తో మెరిసిన సమంత ఫ్యాషన్ ఎంపికలు ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఆ విశేషాలు ఇలా వున్నాయి.. తాజా ఫోటోషూట్‌లో సమంత 'నూరియా' బ్రాండ్‌కు చెందిన రెడ్ రంగు డ్రేప్డ్ ఇండో-వెస్టర్న్ గౌన్‌లో దేవకన్యలా మెరిసిపోయారు. పర్ఫెక్ట్ ఫిట్‌తో ఉన్న ఈ ఔట్‌ఫిట్‌కు 'అమామా జ్యువెలరీ' నుంచి తీసుకున్న గ్రీన్ స్టోన్ గోల్డ్ చోకర్, మ్యాచింగ్ ఇయర్ రింగ్స్ మరియు స్లీక్ బ్రాస్‌లెట్ జత చేశారు. పూజా, అమృత సింగ్ స్టైలింగ్‌లో, జుట్టును వెనక్కి ముడివేసి ఆమె ఇచ్చిన పోజులు ఫ్యాషన్ ప్రియులను అమితంగా ఆకట్టుకుంటున్నాయి. మరో పిక్‌లో సమంత 'రాజ్‌దీప్ రణావత్' లగ్జరీ కలెక్షన్‌కు చెందిన 'ఇమామా' ప్రింటెడ్ 100% ప్యూర్ సిల్క్ కఫ్తాన్ కేప్ డ్రెస్‌లో కనిపించారు. వెయిస్ట్ దగ్గర బెల్టెడ్ టై, స్లీవ్ స్లిట్ డీటైలింగ్‌తో ఉన్న ఈ డ్రెస్ ఆమెకు ఎంతో కంఫర్ట్‌తో పాటు క్లాసీ లుక్‌ను అందించింది. ఇక సమంత ధరిస్తున్న ఈ తరహా కంఫర్టబుల్ అండ్ స్టైలిష్ అవుట్‌ఫిట్స్ ప్రగ్నెట్ స్త్రీలకు కూడా ఫ్యాషన్ ప్రేరణగా నిలుస్తున్నాయని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. 'సెలబ్రిటీ మాస్టర్‌చెఫ్ తమిళ' దివాళీ స్పెషల్ ఎపిసోడ్‌లో సమంత ప్రత్యేక అతిథిగా సందడి చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ షెఫ్ వెంకటేష్ భట్, సమంతకు ఎంతో ఇష్టమైన 'దుర్గా హోటల్ స్టైల్ తాయిర్ వడ' స్వీట్ పొంగల్‌ను స్వయంగా వండి తినిపించారు. "ఒక తండ్రిగా నా చిన్నారి ప్రిన్సెస్ కోసం వండాను" అని షెఫ్ భట్ చెప్పడంతో సమంత తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఆ వడలను 'ప్రసాదం'తో పోలుస్తూ, ఇంటికి కూడా ప్యాక్ చేసి ఇవ్వమని కోరడం విశేషం.

బ్యాక్ అందాలతో సెగలు పుట్టిస్తున్న అలియా..
అవుట్ ఫిట్ లో ప్రత్యేకత ఏంటో తెలుసా?

ప్రముఖ బాలీవుడ్ నటుడు అనిల్ కపూర్ కూతురుగా, ప్రముఖ హీరోయిన్ సోనమ్ కపూర్ చెల్లిగా సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది రియా కపూర్. తొలిసారి 2010లో ఐషా అనే చిత్రంతో నిర్మాతగా తన వృత్తిని ప్రారంభించింది. ఒకవైపు చిత్రాలకు నిర్మాతగా వ్యవహరిస్తూనే.. మరొకవైపు తన సోదరి సోనమ్ కపూర్ తో కలిసి ఫ్యాషన్ లైన్ రీసన్ అనే బ్రాండెడ్ దుస్తుల వ్యాపారాన్ని కూడా ప్రారంభించింది. అలాంటి ఈమె నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ స్టార్ హీరోయిన్స్ ఔట్ ఫిట్ డిజైన్లను షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటూ ఉంటుంది. ఇప్పుడు మరోసారి ఆలియా భట్ లేటెస్ట్ అవుట్ ఫిట్ ఫోటోలను తన ఇంస్టాగ్రామ్ వేదికగా పంచుకుంది. అలియా భట్ ధరించిన ఈ అవుట్ ఫిట్ అందరి దృష్టిని ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ఇకపోతే ఈమె ధరించిన ఈ దుస్తులలో అందరి చూపు ఈమె బ్లౌజ్ పైనే పడడం గమనార్హం. అసలు విషయంలోకి వెళ్తే రా సిల్వర్ తో ఈమె బ్లౌజును చాలా చక్కగా డిజైన్ చేశారు. ఇకపోతే ఆలియా భట్ ధరించిన అవుట్ ఫిట్ విషయానికి వస్తే.. ప్రముఖ డిజైనర్ బ్రాండ్ అనావిలకీ చెందిన టూ – టోన్, డీప్ మాస్ గ్రీన్ కలర్ ప్యూర్ లెనిన్ చీర కట్టుకుంది. దీనికి కాంబినేషన్ లో డిజైనర్లు రింపిల్, హర్ ప్రీత్ రూపొందించిన కస్టమ్ మేడ్, హెవీలీ ఎంబెల్లిష్డ్ రా సిల్వర్ హాల్టర్ నెక్ బ్లౌజ్ ధరించింది. దీనిని ప్రాచీన వెండి ఆభరణాల డిజైన్లు, అలాగే రా జువెలర్స్ ఉపయోగించి చాలా వినూత్నంగా డిజైన్ చేశారు.మొత్తానికైతే డిఫరెంట్ ఔట్ ఫిట్ లో కనిపించి అందరి దృష్టిని తనవైపు తిప్పుకుంది అలియా భట్. ఇకపోతే ఈమె ఈ ప్రత్యేకమైన అవుట్ ఫిట్ ను ధరించడానికి గల కారణం విషయానికొస్తే.. ముంబైలో జరిగిన రామాయణ సినిమా ప్రీమియర్ స్క్రీనింగ్ కోసం ఈ ల్యాండ్ మార్క్ స్టైల్ ను ఈమె ఎంపిక చేసుకున్నారు. ప్రముఖ స్టైలిస్ట్ రియాకపూర్ డిజైన్ చేసిన ఈ లుక్ సాంప్రదాయ చేనేతకు సరికొత్త గ్లామర్ ను జోడించింది.






హీరోయిన్ల విషయంలో అదే వివక్ష.. కోట్లు కుమ్మరించే ధైర్యం చేయండి!

చలన చిత్ర పరిశ్రమలో దశాబ్దాలుగా వేళ్లూనుకుపోయిన లింగ వివక్ష ..బడ్జెట్ కేటాయింపుల్లో వ్యత్యాసాలపై బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కృతి సనన్ మరోసారి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. కథానాయకుల సినిమాలకు వందల కోట్లు గుమ్మరించే నిర్మాతలు.. హీరోయిన్ కేంద్రంగా సాగే సినిమాలకు మాత్రం ఎందుకంత వెనుకంజ వేస్తున్నారంటూ ప్రశ్నించారు. ఇటీవల జరిగిన ఓ మీడియా ఈవెంట్‌లో మాట్లాడిన కృతి ఇండస్ట్రీలో మహిళా నటుల పట్ల చూపిస్తున్న వివక్షపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. హీరోయిన్ల నటన, స్టాండర్డ్స్ పరంగా ఇండస్ట్రీలో ఎంతో మార్పు వచ్చినా? బిగ్ బడ్జెట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ల విషయంలో మాత్రం ఇంకా పాతకాలపు ఆలోచనా విధానమే కొనసాగుతోందని కృతి సనన్ ఆవేదన వ్యక్తం చేశారు. -పఠాన్-, -ధురంధర్- లాంటి భారీ విజువల్స్, యాక్షన్ అంశాలతో కూడిన సినిమాలను పురుష నటులతోనే కాకుండా మహిళా ప్రధాన పాత్రలతో కూడా నిర్మించవచ్చని ధీమా వ్యక్తం చేశారు. కథలో సత్తా ఉంటే ప్రేక్షకులు మహిళా యాక్షన్ సినిమాలను కూడా భారీ ఎత్తున ఆదరిస్తారని స్పష్టం చేశారు. పాన్-ఇండియా రేంజ్‌లో తెరకెక్కే యాక్షన్ డ్రామాల్లో నటించేందుకు తాము ఎంతో సిద్ధంగా ఉన్నామని అయితే నిర్మాతలు ఆ స్థాయి రిస్క్ చేయడానికి ముందుకు రావాలని కృతి విజ్ఞప్తి చేశారు. -నటీనటుల లింగంతో సంబంధం లేకుండా మీరు నమ్మిన మంచి కథకు అంతే స్థాయిలో భారీ బడ్జెట్ కేటాయించే ధైర్యం ప్రొడ్యూసర్లకు ఉండాలి. హీరోయిన్ లీడ్ రోల్ అనగానే బడ్జెట్ కోతలు విధించే సంస్కృతి మారాలి- అని వ్యాఖ్యానించారు.



గోల్డెన్ టచ్‌తో బ్లాక్ అవుట్‌ఫిట్.. కీర్తి సురేష్ లుక్‌లో ఆ క్లాసే వేరు!

టాలీవుడ్ లో తన అందం అభినయంతో ప్రేక్షకులను కట్టిపడేసే నేషనల్ అవార్డ్ విన్నింగ్ హీరోయిన్ కీర్తి సురేష్ ఎప్పుడూ తన ప్రత్యేకమైన ఫ్యాషన్ సెన్స్‌తో ఆకట్టుకుంటూనే ఉంటారు. తాజాగా ఆమె నటిస్తున్న క్రైమ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ 'అక్క' ప్రమోషన్లలో భాగంగా షేర్ చేసిన వింటేజ్-ఇన్స్పైర్డ్ లుక్ సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. బ్లాక్ అండ్ గోల్డెన్ కాంబినేషన్‌లో కీర్తి ప్రదర్శించిన రాయల్ స్టైలింగ్ విశేషాలు ఇప్పుడు చూద్దాం.. ప్రముఖ సెలబ్రిటీ స్టైలిస్ట్ మోహిత్ రాయ్ ఆధ్వర్యంలో కీర్తి సురేష్ ఈ స్టన్నింగ్ లుక్‌ను క్యారీ చేశారు. ప్రసిద్ధ లేబుల్ 'రామ్ మంగో' బ్రాండ్‌కు చెందిన స్లీక్ బ్లాక్ హై-నెక్ బ్లౌజ్, దానికి మ్యాచింగ్‌గా గోల్డెన్ ఫ్లోరల్ ఎంబ్రాయిడరీతో కూడిన లాంగ్ ఫ్లోయింగ్ స్కర్ట్‌లో కీర్తి ఎంతో అందంగా మెరిసిపోయారు. దీనికి తోడు ఓపెన్ గోల్డెన్, ఆలివ్ జాకెట్ ఈ ఔట్‌ఫిట్‌కు మరింత ఎగ్జిటివ్ లుక్‌ను తెచ్చిపెట్టింది. ఈ ట్రెండీ అవుట్‌ఫిట్‌కు తగినట్లుగానే ఆమె యాక్సెసరీస్ కూడా చాలా పర్ఫెక్ట్‌గా సెట్ అయ్యాయి. లుక్‌కి మరింత షార్ప్ ఎడ్జ్ తెచ్చేందుకు రౌండ్ సన్‌గ్లాసెస్ ధరించగా, అపలా బై సుమిత్ర బ్రాండ్‌కు చెందిన సున్నితమైన గోల్డ్ జ్యువెలరీ సాఫ్ట్ గ్లీమ్‌ను ఇచ్చింది. ఇక తేజి సింగ్ అందించిన లాంగ్ బ్రెయిడ్ హెయిర్‌స్టైల్, అఘా జైన్ చేసిన పర్ఫెక్ట్ మేకప్ ఈ వింటేజ్ స్టైల్‌ను ఎంతో పాలిష్డ్‌గా మార్చేశాయి.



Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA